teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 50 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 25 జూలై 2025 | పేజీలు : 08 | వెల 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## జన్మదిన సందర్భంగా కేటీఆర్ కు కెసిఆర్ ఆశీర్వాదం



హైదరాబాద్, జులై 24 (తీన్మార్ న్యూస్): తన పుట్టిన రోజు సందర్భంగా తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ నుంచి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. భార్య, పిల్లలతోసహా ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న కేటీఆర్ తల్లిదండ్రులకు పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా తన పుత్రున్ని ఆలింగనం చేసుకున్న కేసీఆర్, కేటీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కేసీఆర్ శోభమ్మ దంపతులు కేటీఆర్ ను ఆశీర్వదించారు.



# రాష్ట్రంలో కుండపోత వర్షం

- తెలంగాణకు భారీ వర్షాల ముప్పు
- అల్పపీడనం, ఈదురుగాలులతో కుండపోత
- ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావం
- రాష్ట్రవ్యాప్తంగా వానలు.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్
- ఈ మేరకు వాతావరణ కేంద్రం వెల్లడి
- అప్రమత్తంగా ఉండాలి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు
- సమన్వయంతో సహాయక చర్యలు

అల్పపీడనం ప్రభావంతో తెలంగాణకు రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పరిస్థితిపై సమీక్షించి, అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తంగా ఉండాలని, సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



# సిగాచి ప్రమాదంపై సీఎస్‌కు కమిటీ నివేదిక

**సిగాచీ రక్షణ చర్యలు తీసుకోలేదని కమిటీ స్పష్టం**

**రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామిక యాజమాన్యంపై ప్రభావం**



సంగారెడ్డి, జులై 24 (తీన్మార్ న్యూస్): పాశమైలారం సిగాచి ప్రమాదంపై సీఎస్‌కు నిపుణుల కమిటీ నివేదిక సమర్పించింది. అగ్ని ప్రమాదాలపై సిగాచీ కంపెనీ రక్షణ చర్యలు తీసుకోలేదని నివేదికలో కమిటీ స్పష్టం చేసింది. సిగాచి ప్రమాదం తరవాత

మిగతా 2 లో




## భారీ వర్షాలు నేపథ్యంలో స్కూళ్లకు సెలవులు ఇవ్వాలి

**రవాణా కష్టంగా ఉందని తల్లిదండ్రుల ఆవేదన**

**ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా ఎదురుచూపులు**

తెలంగాణ బ్యూరో, జూలై 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయి. ఈ వర్షాల

మిగతా 2 లో



## కేంద్ర హెూంశాఖకు బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్

**దీంతో మరింత ఆలస్యం కానున్న ఆర్డినెన్స్ ఆమోదం**

**బీసీ రిజర్వేషన్ల వ్యవహారంలో మరో కీలక పరిణామం**

.. వివరాలు 2లో



# తెలంగాణ డిస్కంలకు హైకోర్టులో భారీ ఊరట

**రూ.179 కోట్ల బకాయిలపై స్టే**

**TSDISCOMsకు అనుకూలంగా తీర్పు**

**తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా**

**విద్యుత్ కొనుగోలు ఒప్పందాలే వివాదానికి కారణం**

**కోర్టు వెలుపల పరిష్కారం కోసం డిస్కంల వాదన**

హైదరాబాద్, జులై 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలకు భారీ ఊరట లభించింది. రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలపై సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ జారీ చేసిన రూ.179 కోట్ల విద్యుత్ బకాయిల నోటీసుపై తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బకాయిల వసూలుకు సంబంధించి

మిగతా 2 లో

# మంత్రి సీతక్కపై కోర్టు ఎన్బీడబ్ల్యూ రీకాల్

**నాంపల్లి స్పెషల్ కోర్టు ఎదుట హాజరైన సీతక్క**

**రెండు షూరిటీలు ఒక్కొక్కటి రూ.10,000 చొప్పున సమర్పన**

హైదరాబాద్, జులై 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క గురువారం నాంపల్లి స్పెషల్ కోర్టు ఎదుట హాజరయ్యారు. గత విచారణలో హాజరుకాలేకపోవడంతో కోర్టు నాన్ - బెయిల్లేబల్ వారంట్ జారీ చేసింది. దీనితో మంత్రి సీతక్క ఈ రోజు కోర్టుకు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రెండు



# మహిళల ప్రగతికి మహాలక్ష్మి పథకం

**200 కోట్ల ఉచిత ప్రయాణాల మైలురాయి**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసలు**




హైదరాబాద్, జులై 24 (తీన్మార్ న్యూస్): ఆడబిడ్డల ఆర్థిక భారం తగ్గించి, ఆరోగ్య భద్రతకు అండగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం అనేక విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ పథకాన్ని కొందరు ఎగతాళి చేసినప్పటికీ, ఆర్టీసీలో మహిళల ఉచిత ప్రయాణం ఆడబిడ్డలకు ఆర్థిక భారాన్ని తగ్గించి, ఆరోగ్య సంరక్షణకు

మిగతా 2 లో



## చైనా పౌరులకు భారత్ పర్యాటక వీసాల ప్రారంభం

**ఐదేళ్ల విరామం తర్వాత తిరిగి మంజూరు**

.. వివరాలు 2లో

# నాగార్జున సాగర్‌పై కొత్త జల వివాదం



02

- కేఆర్ఎంబీకి తెలంగాణ ఫిర్యాదు
- కేఆర్ఎంబీ అనుమతి లేకుండా ఏపీ నీటి విడుదల
- గతంలోనూ ప్రాజెక్టు నిర్వహణపై వివాదం
- సీఆర్పీఎఫ్ పహారాలో నాగార్జున సాగర్
- నిబంధనలు ఉల్లంఘించిన ఏపీ అధికారులు: తెలంగాణ ఆరోపణ



## సినీ హీరో విజయ్ దేవరకొండకు మరోసారి ఈడీ నోటీసులు

- రానాకు మరోసారి నోటీసులు జారీ అయ్యే అవకాశం
- కేసులోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రవేశం
- సెలెబ్రిటీలపై కొనసాగుతున్న విచారణ

02

## తెలంగాణలో రాజకీయ, సామాజిక చైతన్యం

- జులై 26న రెండు కీలక కార్యక్రమాలు
- నాయకత్వ శిక్షణతో యువతకు దిశానిర్దేశం
- జాగృతి బీఆర్ఎస్ విద్యార్థి రాష్ట్ర స్థాయి సమావేశం
- యువ నాయకత్వ ప్రోత్సాహం






## ఇంటర్మీడియట్ విద్యలో మార్పులకు ప్రతిపాదనలు

- ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టాలని బోర్డు యోచన
- 100 మార్కుల్లో 20 మార్కులు ప్రాజెక్టులు లేదా అసైన్‌మెంట్
- 80 మార్కులకు రాత పరీక్ష నిర్వహించాలని నిర్ణయం

02



## మాజీ మంత్రి మల్లారెడ్డి ఇంటిపై ఐటీ అధికారులు సోదాలు

**విద్యార్థుల నుంచి భారీగా వసూలు చేసినట్లు ఆరోపణలు**

**ఆదాయ పన్నులో హెచ్చు తగ్గులతో సోదాలు**

.. వివరాలు 2లో

# రాష్ట్రంలో కుండపోత వర్షం

తెలంగాణ బ్యూరో, జూలై 24 (తీన్మార్ న్యూస్): అల్పపీడనం ప్రభావంతో తెలంగాణకు రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (IMD) హెచ్చరించింది. ఈ మేరకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పరిస్థితిపై సమీక్షించి, అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తంగా ఉండాలని, సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. దీని కారణంగా గురువారం (జూలై 24) మరియు శుక్రవారం (జూలై 25) రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (%×వీణ%) వెల్లడించింది. సాధారణంగా రుతుపవనాల సమయంలో అల్పపీడనాలు ఏర్పడటం సహజమే అయినప్పటికీ, ఈసారి అల్పపీడనం బలమైన గాలులతో కూడిన వర్షాలకు దారితీస్తుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, అయితే కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన కుండపోత వర్షాలు పడతాయని ఐఎండి తన బులెటిన్‌లో పేర్కొంది. ఈ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యే అవకాశం ఉందని, నదులు, వాగులు, వంకలు పొంగిపొర్లే అవకాశం ఉందని హెచ్చరించింది.



**పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్:**

వాతావరణ శాఖ గురువారం మరియు శుక్రవారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

గురువారం (జూలై 24) ఎల్లో అలర్ట్ జిల్లాల జాబితా: వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి. శుక్రవారం (జూలై 25) ఎల్లో అలర్ట్ జిల్లాల జాబితా: ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, జనగాం, హన్మకొండ, మెదక్, కామారెడ్డి. ఈ జిల్లాల్లో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దని, ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలి.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు:**

భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసరంగా స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్నప్పటికీ, అక్కడి నుంచే సీఎంవో అధికారులతో మాట్లాడి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

సమన్వయంతో పని చేయాలి: ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, భారీ వర్షాలు కురుస్తున్న గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు అన్ని ప్రభుత్వ విభాగాలు (పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలు) సమన్వయంతో పని చేయాలి.

సహాయక చర్యలు: లోతట్టు ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరద ఉద్ధృతి ఎక్కువగా ఉన్న వాగులు, వంకలు, చెరువుల వద్ద నిఘా ఉంచాలని, ప్రజలు అటువైపు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిస్థితి సమీక్ష: భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని, అన్ని విభాగాలతో సమావేశాలు నిర్వహించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సాయం అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని, సెలవులు తీసుకోకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో భారీ వర్షాల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ముందుగానే అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. ప్రజలు కూడా ప్రభుత్వ సూచనలను పాటించి, సురక్షితంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## భారీ వర్షాలు నేపథ్యంలో స్కూళ్లకు సెలవులు ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి

కారణంగా రోడ్లు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరి జన జీవనం తీవ్రంగా దెబ్బతింది. ట్రాఫిక్ నిలిచిపోవడం, విద్యుత్ సప్లై అంతరాయం వంటి సమస్యలు తలెత్తాయి. కొన్ని ప్రాంతాల్లో వరదనీరు ఇళ్లలోకి ప్రవేశించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**పిల్లల రవాణా కష్టమే.. తల్లిదండ్రుల ఆవేదన**

ఇలాంటి పరిస్థితుల్లో తమ పిల్లలను పాఠశాలలకు (Schools) పంపించడం ఎంతో ప్రమాదకరమని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. వర్షం కారణంగా రోడ్లపై నీరు నిలిచిపోవడం, ట్రాఫిక్ సమస్యలు అధికంగా ఉండడం వల్ల పిల్లలు ప్రయాణించడం కష్టంగా మారింది. ముఖ్యంగా ఆటోలు, బస్సులు నడవడంలో అంతరాయమవుతుండటంతో పిల్లల భద్రతపై తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. ఇదే నేపథ్యంలో పాఠశాలలకు తాత్కాలికంగా సెలవులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**ప్రభుత్వ నిర్ణయంపై ఎదురుచూపులు**

ఇవాళ కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో తల్లిదండ్రులు మరింత ఆందోళనకు గురవుతున్నారు. వర్షాలు ఇంకా కురిస్తే స్కూళ్లకు వెళ్లే పరిస్థితి లేదని వారు స్పష్టం చేస్తున్నారు. అయితే ప్రభుత్వ స్థాయిలో ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. వాతావరణ పరిస్థితుల్ని గమనించి ప్రభుత్వమే త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**మహిళల ప్రగతికి 'మహాలక్ష్మి' పథకం**

ఆసరాగా నిలిచి, వారి జీవితాల్లో ఆనందాన్ని నింపిందని ఆయన స్పష్టం చేశారు. మహాలక్ష్మి పథకం ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవడం ఈ పథకం విజయానికి మరో మైలురాయిగా నిలిచింది. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి తన X (గతంలో ట్విట్టర్) వేదికగా ఈ పథకం విజయానికి కారణమైన ప్రతి ఒక్కరినీ అభినందించారు.

**ఆర్టీసీలో పెరిగిన మహిళా ప్రయాణికుల సంఖ్య - ఆరోగ్య సేవలకు మెరుగైన ప్రాప్యత**

ఈ ఒక్క పథకం వల్ల ఆర్టీసీ బస్సులలో మహిళా ప్రయాణికుల ఆక్యుపెన్సీ 35 శాతం నుండి 60 శాతానికి పెరిగిందని సీఎం తెలిపారు. అంతేకాకుండా, పేద మహిళలు చిన్నపాటి ఆరోగ్య సమస్యల చికిత్స కోసం ఆసుపత్రులకు వెళ్ళే సంఖ్య 31 శాతం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రారంభమయ్యే నాటికి, ఆర్టీసీ పూర్తిగా నష్టాల్లో కూరుకుపోయి, "కథ కంచికే" అన్న పరిస్థితి నెలకొందని, పేదల ప్రగతి రథ చక్రం చరిత్ర పుటల్లోకి జారిపోతుందనే అపనమ్మకం ప్రబలిందని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు.

**200 కోట్ల జీరో టికెట్లతో ఆర్టీసీకి పునరుజ్జీవం: ఉద్యోగులు, సిబ్బందికి సీఎం అభినందనలు**

అటువంటి క్లిష్ట పరిస్థితుల నుండి మొదలైన ప్రయాణం నేడు 200 కోట్ల జీరో టికెట్లతో ఆడబిడ్డలకు అండగా నిలిచే స్థాయికి ఎదిగిందని సీఎం వివరించారు. ఆర్టీసీ సంస్థ గట్టెక్కిందని, అదే ఆర్టీసీలో పని చేస్తున్న ఉద్యోగులు స్వయంగా చెప్పడం తనకు ఎనలేని సంతోషాన్ని కలిగిస్తోందని ఆయన అన్నారు. ఆర్టీసీకి ప్రాణం పోసిన ప్రతి ఉద్యోగి, సిబ్బంది, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ యాజమాన్యానికి, రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ కు ముఖ్యమంత్రి తన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ ఎంపీలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజెంటేషన్

### సామాజిక, ఆర్థిక, రాజకీయ, సర్వే విధానంపై సూచనలు

### బీసీల రిజర్వేషన్ల చట్టబద్ధత అంశాలపై సీఎం వివరణ

హైదరాబాద్, జులై 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణాలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుటుంబ సర్వే విధానంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వ్యవహారం, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు, పార్లెమెంటులో ఈ బిల్లు చట్టబద్ధత కోసం చర్చించాల్సిన అంశాలపై సీఎం వివరిస్తున్నారు. దేశంలో దాదాపు 100 ఏళ్ల తర్వాత కులగణన చేపట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు.

దేశానికి ఒక దిక్సూచిలా ఈ సర్వే నిలిచి పోతుందని అన్నారు. ఈ సర్వేపై తెలంగాణలోని అగ్రకులాల నుంచి అభ్యంతరం వచ్చిందని, అందరి సంతోషం కోసం పరిస్థితులను బట్టి ముందుకు సాగాలని వివరించి, ఒప్పించామని పేర్కొన్నారు. ప్రధాని మోడీ పుట్టుకతో ఓబీసీ కాదని, లీగల్లీ కన్వర్టెడ్ ఓబీసీ అని అందుకే ఆయన బీసీల కోసం ఏమీ చేయరని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీల కోసం అన్ని త్యాగాలు చేస్తుందని వెల్లడించారు.

ఓబీసీలకు ఎన్నికల్లో, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ నిర్ణయంతో, అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కులగణన సర్వే పూర్తి చేశామని అన్నారు. కులగణన దేశం మొత్తం చేయాలన్న రాహుల్ పోరాటంతో కేంద్రం దిగివచ్చి, రానున్న జనాభా లెక్కలతోపాటు కులగణనకు ఒప్పుకుందని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. కాగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఈ సర్వేలో 94,863 మంది ఎన్యూమరేటర్లు, 9,628 మంది సూపర్‌వైజర్లు 94,261 ఎన్యూమరేషన్ బ్లాక్‌లలో 56 ప్రశ్నలతో ఇంటింటికీ వెళ్లి 3.55 కోట్ల మంది జనాభా (96.9%) డేటాను సేకరించారు, 76,000 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజుల్లో డిజిటలైజేషన్ పూర్తి చేశారు. సర్వే ఫలితాల ప్రకారం, రాష్ట్రంలో బీసీలు 56.4% (బీసీ ముస్లింలు 10.08%), ఎస్సీలు 17.45%, ఎస్టీలు 10.08%, ఉన్నత కులాలు 10.09%, 3.09% మంది కులం లేనివారిగా పేర్కొన్నారు.

## నాగార్జున సాగర్‌పై కొత్త జల వివాదం

తెలంగాణ బ్యూరో, జులై 24 (తీన్మార్ న్యూస్): శ్రీశైలం జలాశయం నిండక ముందే వచ్చిన వరదను వచ్చినట్టే నీటిని తరలించుకుపోతున్న ఏపీ దృష్టి ఇప్పుడు నాగార్జున సాగర్ పై పెట్టింది. కేఆర్ఎంబీ అనుమతి లేకుండా తాగు అవసరాల పేరుతో సాగర్ కుడి కాలువకు నీటిని విడుదల చేసుకున్నారు. దీనిపై తెలంగాణ కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసింది. 2023 నవంబర్ 30న ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఏపి అధికారులు పోలీస్ బలగాలతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై దౌర్జన్యంగా ప్రవేశించి ఏపీ వైపు నుంచి 13 గేట్లు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వాణ పై తెలుగు రాష్ట్రాల మధ్య వివాద రగిలింది. సాగర్ ప్రాజెక్టు సమస్యను పరిష్కరించేందుకు కేఆర్ఎంబి కృష్ణా రివర్ యాజమాన్యం బోర్డు రంగంలోకి దిగింది. నీటి వాటాల వాడకంపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాన్ని సద్దుమణిగేలా నీటి ఇరు రాష్ట్రాలకు నీటి వాటాలు కేటాయింపు నిర్వహించారు. దీంతోపాటు ప్రాజెక్టు నిర్వహణ విషయంలో సైతం ప్రాజెక్టు 26 గేట్లలో తెలంగాణ వైపున్న13 గేట్లను తెలంగాణ అధికారులు ఏపీ వైపు ఉన్న 13 గేట్ల నిర్వహణ ఆయా రాష్ట్రాల అధికారులే మైంటైన్ చేసేలా కేఆర్ ఎంబీ ఆదేశాలను జారీ చేసింది. అప్పటినుంచి భద్రత విషయంలో కేంద్ర సీఆర్పిఎఫ్ బలగాలు నాగార్జున సాగర్ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సుమారు 18



నెలల పాటు ఇటు తెలంగాణ అటు ఏపీ వైపు భద్రత బలగాలు డ్యాం పై విధులు నిర్వహించారు. సాగర్ ప్రాజెక్టు పై నెలకొన్న ప్రాజెక్టు నిర్వహణ, భద్రత, నీటి వాటాల పంపకం, మరమ్మతుల వంటి విషయంలో కేఆర్ ఎంబీ తీసుకుని నిర్ణయాలకు ఆదేశాలకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి పని చేస్తున్నాయి. కానీ తాజాగానిన్న ఏపీ అధికారులు కేఆర్ ఎంబీ నిబంధనలను ఉల్లంఘించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి కుడికాలువకు అక్రమంగా నీటిని వదిలారు. దీంతో మరోసారి తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం రేకెత్తింది. సాగర్ కుడి కాల్వకు అక్రమ నీటి తరలింపును వెంటనే ఆపాలని కోరుతూ తెలంగాణ ఇరిగేషన్ అధికారులు కృష్ణా రివర్ బోర్డు కు ఫిర్యాదు చేశారు.

## సినీ హీరో విజయ్ దేవరకొండకు మరోసారి ఈడీ నోటీసులు


హైదరాబాద్, జూలై 24 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో మరోసారి కీలక పరిణామం చోటు చేసుకుంది. బెట్టింగ్ యాప్ ల మోజులో పడి పలువురు యువకులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకున్న పోలీస్ శాఖ బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేసే వారిపై తీవ్ర స్థాయిలో మండిపడింది. పలువురు సెలెబ్రిటీలపై కేసులు కూడా నమోదు చేసింది. తాజాగా ఈ వ్యవహారంలోకి ఈడీ ఎంటర్ అయింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ లో పాల్గొన్న పలువురు సినీ ప్రముఖులకు నోటీసులు ఇచ్చింది.



ఈ కేసులో నిందితులుగా ఉన్న పలువురు సెలెబ్రిటీలను విచారణకు రావాల్సిందిగా నోటీసులు జారీ చేశారు ఈడీ అధికారులు. ఈనెల 23న దగ్గుబాటి రానా, 30న ప్రకాష్ రాజ్, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, ఆగస్టు 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని ఈడీ తన నోటీసులో పేర్కొన్న సంగతి తెలిసిందే. ఐతే ఇప్పటికే ఒకసారి విచారణకు హాజరయ్యారు నటుడు విజయ్ దేవరకొండ. అయినప్పటికీ మళ్ళీ విచారణకు రావాలని ఈడీ నోటీసులు ఇచ్చింది. ఇక నిన్న విచారణకు రావాల్సిన హీరో రానా సైతం తనకు కొంత సమయం కావాలని అధికారులను కోరారు. ఈ క్రమంలో రానా కు కూడా మరోసారి నోటీసులు జారీ చేసే అవకాశం కనిపిస్తోంది.తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో మరోసారి కీలక పరిణామం చోటు చేసుకుంది. బెట్టింగ్ యాప్ ల మోజులో పడి పలువురు యువకులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకున్న పోలీస్ శాఖ బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేసే వారిపై తీవ్ర స్థాయిలో మండిపడింది. పలువురు సెలెబ్రిటీలపై కేసులు కూడా నమోదు చేసింది. తాజాగా ఈ వ్యవహారంలోకి ఈడీ ఎంటర్ అయింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ లో పాల్గొన్న పలువురు సినీ ప్రముఖులకు నోటీసులు ఇచ్చింది.

## ఇంటర్మీడియట్ విద్యలో మార్పులకు ప్రతిపాదనలు

హైదరాబాద్, జులై 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఇంటర్ బోర్డు ఇంటర్మీడియట్ విద్యలో పలు మార్పులను ప్రతిపాదించింది. ఆర్ట్స్ గ్రూప్‌లతో పాటు భాషా సబ్జెక్టుల్లో కూడా ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టాలని బోర్డు భావిస్తోంది. మొత్తం 100 మార్కుల్లో 20 మార్కులను ప్రాజెక్టులు లేదా అసైన్‌మెంట్‌ల రూపంలో ఇంటర్నల్‌గా కేటాయించి, మిగతా 80 మార్కులకు రాత పరీక్ష నిర్వహించాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. ప్రభుత్వం ఆమోదం ఇస్తే, సైన్స్ గ్రూప్‌లతో పాటు ఆర్ట్స్ గ్రూప్ విద్యార్థులకు కూడా 20 మార్కుల ప్రాజెక్ట్ వర్క్ తప్పనిసరి కానుంది. ఇప్పటికే 2023-24 విద్యాసంవత్సరం నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్ సబ్జెక్టులో 20 మార్కుల ప్రాక్టికల్స్ అమల్లో ఉన్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి సెకండ్ ఇయర్ ఇంగ్లీష్‌లో కూడా ఇదే విధానాన్ని అమలు చేయనున్నారు. ఇక ఈ ప్రతిపాదనల ప్రకారం భవిష్యత్తులో అన్ని భాషా సబ్జెక్టుల్లోనూ ఇంటర్నల్ మార్కులు అమలు చేయనున్నారు. దీంతో హెచ్ఈసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూప్‌లలోని ప్రతి సబ్జెక్టుకు 20 ఇంటర్నల్ మార్కులు కేటాయించబడతాయి. 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ సిలబస్‌లో మార్పులు చేయడం పాటు పరీక్షల విధానంలోనూ ఈ మార్పులను చేర్చాలని బోర్డు యోచిస్తోంది. పాఠ్య ప్రణాళిక రివిజన్ కమిటీ నిపుణుల సిఫారసుల ఆధారంగా ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందజేశారు. ప్రభుత్వం అనుమతిస్తే ఈ ఏడాది నుంచే పరీక్షల విధానంలో కొత్త మార్పులు అమల్లోకి రావచ్చు.




## సిగాచి ప్రమాదంపై సీఎస్‌కు కమిటీ నివేదిక



మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర వ్యాప్తంగా ఇండిస్ట్రియల్ మేనేజ్మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిపింది. ఇండస్ట్రియల్ ఏరియాలోనే అగ్నిమాపక నియంత్రణ యంత్రాలను ఏర్పాటు చేయాలని నివేదికలో కమిటీ స్పష్టం చేసింది. ఆయా కంపెనీల్లో పనిచేసే వలస కార్మికుల వివరాలను కార్మికశాఖ ముందే ఉండాలని కమిటీ పేర్కొంది. ఇదిలా ఉంటే పాశమైలారం ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మొత్తం 45 మంది మరణించగా 8 మంది ఆచూకీ అసలు లభించనే లేదు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునారావృతం కాకుండా ఉండేందుకు, కంపెనీపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం కమిటీ వేసింది.

## కేంద్ర హోంశాఖకు బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్

హైదరాబాద్, జులై 24 (తీన్మార్ న్యూస్): బీసీ రిజర్వేషన్ల వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ ను పంపగా ఆయన న్యాయ సలహా కోసం దానిని కేంద్ర హోంశాఖకు పంపించారు. అయితే ముందుగా అడ్వొకేట్ జనరల్, న్యాయనిపుణులతో చర్చించిన అనంతరం గవర్నర్ ఈ ఆర్డినెన్స్ ను హోంశాఖకు పంపాలనే నిర్ణయం తీసుకున్నారు. దీంతో బీసీ రిజర్వేషన్స్ ఆర్డినెన్స్ మరింత ఆలస్యం కానున్నట్టు తెలుస్తోంది. మరోవైపు హైకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణలో స్థానిక ఎన్నికలు సెప్టెంబర్ 30 లోగా పూర్తి చేయాల్సి ఉంది. కాగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం ఓ కొలిక్కి వచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## చైనా పౌరులకు భారత్ పర్యాటక వీసాల ప్రారంభం

న్యూ ఢిల్లీ, జులై 24 (తీన్మార్ న్యూస్): ఐదేళ్ల విరామం తర్వాత, గురువారం నుండి చైనా జాతీయులకు పర్యాటక వీసాలు జారీ చేయడం భారత్ తిరిగి ప్రారంభించింది. బీజింగ్‌లోని భారత రాయబార కార్యాలయం మరియు షాంఘై మరియు గ్వాంగ్‌జౌలోని కాన్సులేట్‌లలో అపాయింట్‌మెంట్ తర్వాత వీసాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు మరియు పొందవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తును పూర్తి చేసి, అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేసి, వారి పాస్‌పోర్ట్ మరియు ఇతర అవసరమైన పత్రాలను వ్యక్తిగతంగా భారత వీసా దరఖాస్తు కేంద్రాలకు సమర్పించిన తర్వాత చైనా పౌరులు భారతదేశానికి పర్యాటక వీసా కోసం దరఖాస్తు చేసుకోవచ్చని బీజింగ్‌లోని భారత రాయబార కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది. గత నెల 30న కైలాస మానసరోవర్ యాత్ర పునఃప్రారంభమైన తర్వాత ఈ చర్య దగ్గరగా వచ్చింది.

## మాజీ మంత్రి మల్లారెడ్డి ఇంటిపై ఐటీ అధికారులు సోదాలు

హైదరాబాద్, జులై 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఇంటిపై ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఇంజినీరింగ్, మెడికల్ సీట్ల విషయంలో విద్యార్థుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసినట్లుగా ఆరోపణలు రావడంతో ఐటీ అధికారులు తనిఖీలు చేపట్టారు. విద్యార్థుల నుంచి వచ్చిన డబ్బుల విషయంలో ఆదాయ పన్నులో హెచ్చు తగ్గులను గుర్తించడంతో ఐటీ సోదాలు జరుగుతున్నట్టు సమాచారం. మల్లారెడ్డి కుటుంబ సభ్యులు ప్రీతి రెడ్డి, భద్ర రెడ్డి ఇంట్లో ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. ఐటీ అధికారుల తనిఖీలపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## తెలంగాణ డిస్కంలకు హైకోర్టులో భారీ ఊరట

మొదటి పేజీ తరువాయి

TSDISCOMsపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కేంద్రాన్ని ఉత్తర్వుల్లో ఆదేశించింది. అలాగే ఈ కేసు విచారణను హైకోర్టు మూడు వారాలకు వాయిదా వేసింది. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు సంబంధించిన బకాయిల చెల్లింపులపై తలెత్తిన వివాదంపై ఈ స్టే ఆర్డర్ జారీ అయింది. TSDISCOMs తరఫున న్యాయవాది ఈ బకాయిలు చెల్లించాల్సిన అవసరం లేదని, ఈ వివాదాన్ని కోర్టులో కాకుండా రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ లేదా ఆర్బిట్రేషన్ ద్వారా పరిష్కరించుకునేలా ఆదేశాలు ఇవ్వాలని వాదించారు. ఈ నేపథ్యంలో తదుపరి విచారణ వరకు చర్యలను నిలిపివేయాలని కేంద్రాన్ని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది హైకోర్ట్.

## మంత్రి సీతక్కపై కోర్టు ఎన్బీడబ్ల్యూ రీకాల్

మొదటి పేజీ తరువాయి

షూరిటీలు ఒక్కొక్కటి రూ.10,000 చొప్పున సమర్పించారు. దీంతో కోర్టు ఎన్బీడబ్ల్యూ ను రీకాల్ చేసింది. 2021లో కరోనా మహమ్మారి తీవ్ర స్థాయిలో విస్తరించిన సమయంలో పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల బిల్లులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యశ్రీలో కరోనా చికిత్సను కలపాలని డిమాండ్ చేస్తూ సీతక్క నాయకత్వంలో నిరసన కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. అయితే, ఈ నిరసనపై ప్రభుత్వం కరోనా వ్యాప్తికి కారణమయ్యారు అనే ఆరోపణలతో కేసు నమోదు చేసింది. గురువారం కోర్టులో హాజరైన అనంతరం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ కరోనా పీక్స్ టైమ్‌లో పేదల్ని కాపాడాలని, ఆరోగ్యశ్రీలో చికిత్స కలపాలని డిమాండ్ చేశాం. కానీ, అదే కారణంగా మాపై తిరిగి కేసులు పెట్టారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌లో లక్షల్లో బిల్లులు వసూలు చేసినా, బడుగుల ప్రజలు ప్రాణాలతో పోరాడినా ప్రభుత్వం స్పందించలేదు. ఇక మేము మాట్లాడితే మాత్రం ఆరోపణలు, కేసులు. ఇది బాధాకరం అని అన్నారు. న్యాయవ్యవస్థపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. కోర్టు తీర్పులను గౌరవిస్తాం అంటూ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ కేసులో తదుపరి విచారణను కోర్టు ఆగస్ట్ 13కు వాయిదా వేసింది.

## తెలంగాణలో రాజకీయ, సామాజిక చైతన్యం

హైదరాబాద్, జులై 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాజకీయ, సామాజిక చైతన్యాన్ని మరింత పెంచేందుకు ఈ నెల 26న రెండు కీలక కార్యక్రమాలు జరగనున్నాయి. ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి సంస్థ యువత, మహిళలను నాయకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్‌లో లీడర్ శిక్షణ తరగతులను నిర్వహిస్తోంది.



అదే రోజు, భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాచారంలోని విఎన్ఆర్ కన్వెన్షన్‌లో రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ రెండు కార్యక్రమాలు రాష్ట్రంలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడనున్నాయి.

**నాయకత్వ శిక్షణతో యువతకు దిశానిర్దేశం**

తెలంగాణ జాగృతి సంస్థ, ఎమ్మెల్సీ కవిత నాయకత్వంలో యువత, మహిళలను బలమైన నాయకులుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్‌లో జరిగే ఈ కార్యక్రమం ద్వారా నాయకత్వ లక్షణాలను, సామాజిక సమస్యలపై అవగాహన, నిర్ణయాధికార నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

**రాజకీయాలపై అవగాహన**

తెలంగాణ సమాజంలో మార్పు తీసుకురావాలంటే, యువత, మహిళలు నాయకత్వ బాధ్యతలు తీసుకోవాలని కవిత పేర్కొన్నారు. ఈ శిక్షణలో పాల్గొనే వారికి నాయకత్వం, కమ్యూనికేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడంతో పాటు, తెలంగాణ సంస్కృతి, చరిత్ర, రాజకీయాలపై అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని యువతకు స్ఫూర్తినిచ్చే వేదికగా ఉంటుందని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

**బీఆర్ఎస్ విద్యార్థి విభాగం**

అదే రోజు నాచారంలోని విఎన్ఆర్ కన్వెన్షన్‌లో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు ప్రధాన వక్తలుగా పాల్గొననున్నారు. యువ విద్యార్థులను రాజకీయంగా చైతన్యవంతం చేయడం, వారి సమస్యలను అర్థం చేసుకోవడం, రాష్ట్ర అభివృద్ధిలో వారి పాత్రను బలోపేతం చేయడమే ఈ సమావేశం లక్ష్యం. విద్య, ఉపాధి, సామాజిక న్యాయంపై చర్చలు జరపడంతో పాటు, విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇస్తారు.

# ఈ నెల 27న జీపీఓ, లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్షలు

## నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 24 (తీన్మార్ న్యూస్): గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఈ నెల 27వ తేదిన జరుగనున్న గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ పరీక్షలు నిర్వహణపై రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, పంచాయతి రాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి పరీక్షను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నామని, 38 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాస్తున్నారని తెలిపారు. అలాగే లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్ష జిల్లా కేంద్రంలోని జివిటిసి కేంద్రంలో వ్రాత, ప్రాక్టీకల్ పరీక్షలు అదే రోజు ఉదయం, సాయంత్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్య ర్థులు చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష నిర్వహణలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ప్రశ్న, జవాబు పత్రాలను పోలీస్ భద్రత నడుమ తరలించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్, సింగరేణి అధికారులకు సూచించారు. మంచినీరు సరఫరా చేయాలని, మున్సిపల్, పంచాయతి అధికారులు పరీక్షా కేంద్రాల్లో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. సిబ్బంది, పరీక్ష వ్రాసే అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యూలేటర్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదని, నిశిత పరిశీలన తదుపరి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు అనింతించాలని తెలిపారు. తనిఖీ చేసే అధికారులు పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా పకడ్బంధిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# భారతి దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 24 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, భూ భారతి దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన రెవెన్యూ, గృహ నిర్మాణ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలని తెలిపారు. కాటారం డివిజన్ లోని పైలెట్ మండలాల్లో అన్ని ఇండ్ల నిర్మాణం చేపట్టాలని, లబ్ధిదారులకు అవగహన కల్పించాలని తెలిపారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆగస్టు 15వ తేది వరకు అన్ని దరఖాస్తులు విచారణ పూర్తి కావల్సి ఉందని స్పష్టం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని, నీటి నిల్వల వల్ల దోమల విస్తరణను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా పంచాయతీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



మంగపేట, జూలై 24 (తీన్మార్ న్యూస్): టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు మంగపేట మండలంలో కాస్తూరి భాయి మహిళా మండలి వృద్ధాశ్రయంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మినారాయణ, %గ్రూజూ% చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగారమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, జిల్లా మహిళా నాయకురాలు, కొమరం ధనలక్ష్మి ,పార్టీ నాయకులు, చిట్టీమల్ల సమ్మయ్య, కర్రీ శ్యాంబాబు, కూర్బన్ అలీ, చిలకమర్రి రాజేందర్, నూతిలకంటి ముకుందం,అయూబ్, గాదె శ్రీనివాస్ చారి,యాదల్ల రాజయ్య, భుట్టో, తిరుపతి, దంతనపల్లి నరేందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు, నూనె లింగయ్య, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, మునిగాల సాంబులు,యూత్ మండల అధ్యక్షులు గుమ్మల వీరాస్వామి, యూత్ నాయకులు నిమ్మగడ్డ ప్రవీణ్, పిల్లలమర్రి వేణు, ముప్పారాపు సందీప్, గౌని రమేష్, సంకోజు ప్రశాంత్, కర్రీ శ్రీను,కొమరం సందీప్ (చంటి), ఇందారాపు రమేష్,బడిశా నవీన్,,జాడి రవి, ఈశ్వర్ చందు, మహేష్ , సాంబయ్య, మునిగాలా మహేష్ , %ఎం% అజ్జు, సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, బీసా సాంబయ్య, మునిగేలా నరేష్, కుమార్ స్వామి, నవీన్, తదితరులు పాల్గొన్నారు,

# ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు దరఖాస్తులు ఆహ్వానం

మహబూబాబాద్ జిల్లా, జులై 24 (తీన్మార్ న్యూస్): 2025-26 సంవత్సరానికి గాను మహబూబాబాద్ జిల్లా లో చదువుతున్న (SC/ST/BC/OC/EBC) విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు ఆఖరు తేది: 30.09.2025 ఉన్నందున www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో

చేసుకోగలరని అలాగే ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు ప్రభుత్వ విద్యాలయములో 5వ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న SC విద్యార్థిని, విద్యార్థులు కూడా ఇదే వెబ్ సైట్ లో అప్లై చేసుకోగలరని జిల్లా షెడ్యుల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి కోరారు.

# గోదావరి ప్రభావం పెరిగింది

## ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ఏటూరు నాగారం, జూలై 24 (తీన్మార్ న్యూస్): గోదావరి ప్రభావం పెరిగింది ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం ఏటూరు నాగారం మండలంలోని దొడ్ల, కొండాయి బ్రిడ్జి గోదావరి వరద ఉధృతిని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు రోజులు కురుస్తున్న వర్షానికి గోదావరి వరద ఉధృత పొంగిందనీ, తాత్కాలిక రోడ్డు కొట్టుకొని పోయిందని, కొండాయి గ్రామ ప్రజలకు నిత్యవసర సరుకులు, వైద్యాధికారులను అందుబాటులో ఉంచామని ప్రజలకు కావలసిన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టామని అత్యవసర పనుల కోసం ఒక బోటును అందుబాటులో ఉంచామని, అదనంగా రెండు బోర్డులు ఈ రోజు తెప్పించడం జరుగుతుందని, గ్రామ ప్రజలకు సంబంధిత అధికారులను అందుబాటులో ఉంచామని తెలిపారు. దీనితోపాటు సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో

రెండు బోట్లను సమకూర్చుకున్నామని అదేవిధంగా

ఎన్డీ ఆర్ఎఫ్ టీంతో పాటు నాలుగు బోట్లు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ప్రస్తుత సమయంలో జిల్లాలో, ఎగువేల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి ఉధృతి పెరిగిన దృశ్య ముంపు గ్రామాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా వారికి నెలకు సరిపడే నిత్యవసర వస్తువులను సిద్ధం చేశామని, అత్యవసర సమయాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి బోట్లను ఏర్పాటు చేయడమే కాకుండా ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను నియమించామని ఆయన తెలిపారు. వీటితోపాటు అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నారని వివరించారు. జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. అత్యవసర సేవలకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు మేరకు రానున్న మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ సమయంలో వర్షం వస్తుందో తెలీదు కాబట్టి ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొంగి పొర్లే నది నాలాలు దాటకుండా గ్రామాలలో టాం టాం ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పొంగిపొర్లే వాగులు, రహదారుల్లో ప్రజలు రవాణా చేయకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని సూచిక బోర్డు ఎర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు అత్యవసర సేవలకు తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ నాగరాజు, తహసిల్దార్ జగదీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి

## చదువే ఆయుధంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, జూలై 24 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం గోవిందరావు పేట మండలం పసర గ్రామంలోని జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించి ఈరోజు హాజరైన టీచర్ల వివరాలను రిజిస్టర్, అలాగే మధ్యాహ్న భోజనం కి సంబందించిన రిజిస్టర్ లని పరిశీలించారు. అనంతరం క్లాస్ రూం లకు వెళ్లి విద్యార్థులతో పలు అంశాల పైన మాట్లాడారు. అందరికి యూనిఫామ్స్, నోట్ బుక్స్ వచ్చాయా, మధ్యాహ్న భోజనం బాగుంటుంద మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని అలాగే ఫుడ్ కమిటీ లో ఉన్న విద్యార్థులతో ప్రత్యేకంగా భోజనం నాణ్యత గురించి ఆరా తీశారు. 9వ, 10 వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించి వంద శాతం అందరూ హైఎస్ట్ మార్క్ లు వచ్చేలా కృషి చేయాలన్నరు. ఏ ఏ విద్యార్థులు ఏ సబ్జెక్ట్ ల్లో వీక్ గా ఉన్నారో ఒక్కో విద్యార్థి ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వీక్ ఉన్న సబ్జెక్ట్ లను ఉపాధ్యాయులు రివిజన్ చేయాలన్నారు. ప్రతీ రోజూ విద్యార్థులు పాఠశాలకి వచ్చేలా మానటరింగ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహారీగోడ, వంటశాల ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

## నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి



మహబూబాబాద్ జిల్లా, జూలై 24 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ మండలం ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు, సిబ్బందితో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రి మరియు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ వర్షాభావ పరిస్థితుల్లో వైద్య సిబ్బంది స్థానికంగా ఉంటూ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు, ఎవరైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలను పరిశీలించి సలహాలు సూచనలు చేశారు. మరియు మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో జరగాలని, సాధారణ ప్రసవాలు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగేలా పర్యవేక్షించాలన్నారు, ఎవరైనా అబార్షన్లు ప్రోత్సహిస్తే అలాంటి వారి సమాచారాన్ని ప్రభుత్వ వైద్యులకు అందించాలన్నారు, సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించాలని, పిల్లలకు వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని, అసంక్రమిత వ్యాధులైన బిపి షుగర్, క్యాన్సర్ వ్యాధులు నిర్ధారణ 30 సంవత్సరములు పైబడిన వారందరినీ పరీక్షించాలని, రెండు వారాలకు పైన దగ్గుతో బాధపడుతున్న వ్యక్తులకు తెమడ పరీక్షలు చేయాలని, టెలి మెడిసిన్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, గార్ల మండల పరిధిలో జరుగుతున్న అబార్షన్ ల పైన విస్తృతంగా సమీక్ష నిర్వహించి 16 వారల పైన జరిగిన అబార్షన్ ల పైన నిరంతర నిఘా పెట్టాలని అనుమానిత అబార్షన్ ల యొక్క వివరాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నకు అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, వైద్యాధికారులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, డాక్టర్ శివ డిప్యూటీ డెమో ప్రసాద్, సి హెచ్ ఓ సక్కుబాయి, హెచ్ ఈ ఓ లోక్య, యం ఎల్. హెచ్ పి లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విత్తనాలు, ఎరువులు, మందులు అందుబాటులో ఉంచాలి

## విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

## జిల్లాలో సరిపడా విత్తనాలు, ఎరువులు, మందులు ఉన్నవి

## రైతులు ఆందోళన చెందవద్దు : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు జిల్లా, జూలై 24 (తీన్మార్ న్యూస్): ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సరిపోను విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాలలో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. గురువారం ఏటూరు నాగారం మండలం చిన్నబోయిన గ్రామం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఎరువుల విక్రయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వాలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులు, లైసెన్స్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈ-పాస్ మిషన్ వినియోగం గురించి విత్తన, ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు. రిజిస్టర్ సక్రమంగా నిర్వహించాలని పిఎసిఎస్ ఇబ్బందికి సూచించారు. ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ వేణుగోపాల్, పి ఎస్ సి ఎస్ సీఈఓ గౌరి, ఏ ఈ ఓ రాజు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# యూరియా జిల్లాకు సరిపడా అందుబాటులో ఉంది

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ప్రభుత్వ పాఠశాలల్లో భోజనం మెనూ ప్రకారం అందించాలి



వరంగల్ జిల్లా, జూలై 24 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాలో యూరియా పంపిణీ మరియు మిడ్డెమిల్స్ లో పిల్లలకు మేను ప్రకారంగా పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారా లేరా అనే దానిపై నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ పాక్స్, మరియు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, రుద్రాగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోల్లోని పల్లె లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల

ఆకస్మికంగా తనిఖీ చేశారు. నల్లబెల్లి మండలంలో అదనంగా %జూఖఎం% సెంటర్లు ప్రారంభించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు గుండ్లపహాడ్ లో ప్రారంభించిన సెంటరు ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ యూరియాను ఎకరానికి ఒక బస్తా మాత్రమే వేయాలని, ఎక్కువగా యూరియా వేసినట్లు అయితే యూరియా నత్రజని శాతం తగ్గుతుందని, వ్యవసాయ శాస్త్రవేత్తలు మీరు పండించే పంటలలో మెలుకువలు చెప్పుటకు ప్రతి శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారని జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకి సరిపడ యూరియా అందుబాటులో ఉందని,ఎవరు ఆధైర్య పడకూడదని, యూరియా ఎక్కువగా నిలువలు ఉండకూడదని, ఇంట్లో నిలువ చేయడం వలన అనారోగ్య సమస్యలు వస్తాయని, అదే కాకుండా యూరియా నత్రజని శాతం తగ్గి పోతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం నల్లబెల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,తో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించుటలో ప్రభుత్వ పాఠశాలల పని తీరు పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా తనికి చేశారు. ఈ తనిఖీలో గుండ్లపహాడ్ ప్రైమరీ స్కూల్ పరిశీలించి వర్షాకాలంలో శుభ్రత పరిశుభ్రత పాటించాల్సిందిగా పిల్లలకు సూచించారు. రుద్రాగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ క్లాస్ రూమ్ లను , కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించారు. అక్కడి విద్యార్థుల విద్య బోధన ఎలా ఉంది అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పిల్లల మేధా శక్తిని పరిశీలించుటకై హిందీ,తెలుగు ఇంగ్లీష్ ను పిల్లలతో చదివింది వారి ప్రజ్ఞను గుర్తించి వారికి కంపాస్ బాక్స్ ను గిఫ్ట్ గా అందించారు. అందుకు పిల్లలు జిల్లా కలెక్టర్ కి థాంక్స్ చెప్పగా పిల్లల్లోని ఆనందాన్ని చూసి ఇలాంగే గుడ్ మార్క్స్ తెచ్చుకుంటే మీకు మంచి మంచి గిఫ్ట్ వస్తాయని పిల్లల్లో ఉత్సాహాన్ని నింపారు. పిల్లల చదువులో నాణ్యతా ప్రమాణాలను పెంపొందించేలా ఏ ఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ఉపయోగించి) డిజిటల్ క్లాసుల ద్వారా నాణ్యమైన విద్య బోధన అందించాలని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుకు, టీచర్లకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, నల్లబెల్లి తహసిల్దార్ కృష్ణ , మండల వ్యవసాయ అధికారి బి రజిత వ్యవసాయ విస్తరణ అధికారులు మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర, తదితరులు ఈ సందర్శనలో ఉన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ భూములను పరిరక్షించండి

### కేయు భూములలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించవద్దు

### యూనివర్సిటీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

### కాకతీయ యూనివర్సిటీ ఐక్య విద్యార్థి సంఘాలు



హనుమకొండ కేయు, జూలై 24 (తీన్మార్ న్యూస్): ఈ రోజు కాకతీయ యూనివర్సిటీలో పబ్లిక్ హియరింగ్ కు వచ్చిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమీషన్ చైర్మెన్ ఆకునూరి మురళికీ కాకతీయ యూనివర్సిటీ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, డిఎస్ఏ రాష్ట్ర కో- కన్వీనర్ మున్నా గణేష్, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, బిఆర్ఎస్వి యూనివర్సిటీ అధ్యక్షులు భైరపాక ప్రశాంత్, ఎస్ఎస్యు జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయి కుమార్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు కమ్మర్పల్లి శివ లు మాట్లాడుతూ 1976లో ఏర్పడిన కాకతీయ యూనివర్సిటీకీ అప్పటి రెవెన్యూ అధికారులు 720 ఎకరాలను ప్రత్తిపాదించగా యూనివర్సిటీకి కేవలం 670 ఎకరాలను మాత్రమే అప్పగించారు. ఈ 670ఎకరాలలో ప్రభుత్వ అవసరాలకు దాదాపు 72 ఎకరాలను తీసుకుంది. అలాగే ఇతరుల ఆధీనంలో దాదాపు 40 నుంచి 50 ఎకరాల వరకు కబ్జాలకు గురైనది. ప్రస్తుతం యూనివర్సిటీ మధ్యలో నుండి వెళ్లిన కాకతీయ కెనాల్ పరిసర ప్రాంతాలు యూనివర్సిటీ అవసరాలైన భవనాలు, ఇతర అవసరాలకు అనుకూలంగా లేవు. యూనివర్సిటీకీ భవిష్యత్తులో నూతన కోర్సులు ఇచ్చే అవకాశం ఉన్నందున వాటికి సరిపడా భవనాలు, విద్యార్థులకు హాస్టల్స్, రీసెర్చ్ సెంటర్లు కోసం అధిక మొత్తంలో భూమి అవసరం ఉంటుంది. యూనివర్సిటీ పాలకమండలి జూన్ 17వ తేదీన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం 15 ఎకరాల యూనివర్సిటీ భూమిని కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయం చాలా దూరదృష్టకరమని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాన్ని ఇతర ప్రభుత్వ భూములలో నిర్మించాలని, అలాగే గతంలో విజిలెన్స్ అధికారులు చేపట్టిన సర్వే రిపోర్టును రిలీజ్ చేసి, యూనివర్సిటీకి హద్దులు నిర్వహించి చుట్టు ప్రహరీ గోడ నిర్మించాలన్నారు.

- యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను భర్తీ చెయ్యాలి.
- యూనివర్సిటీలో ఉన్న %ూఖీజ% కోర్సులను రెగ్యులర్ చెయ్యాలి.
- యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతిని కల్పించాలి.
- యూనివర్సిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 500కోట్ల నిధులు కేటాయించాలి.
- విద్యార్థులకు సరిపడా నూతన హాస్టల్స్ నిర్మించాలి.

ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డి ఎస్ నాయకులు పోలబోయిన రాజు, డిఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పల శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత గా ఉండాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ఆరెపల్లిలోని ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



హనుమకొండ జిల్లా, జూలై 24 (తీన్మార్ న్యూస్): హాస్టల్ విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం ఆరెపల్లిలోని గిరిజన ఆశ్రమ గురుకుల బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. తరగతులు సందర్శన సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడగా తమకు మరికొన్ని పాఠ్య పుస్తకాలు రావాల్సి ఉందని విద్యార్థులు చెప్పడంతో వెంటనే పాఠ్య పుస్తకాలు అందించాలని ఎంఈవో ను ఆదేశించారు. మెనూ ఎలా ఉంటుందని విద్యార్థులను కలెక్టర్ అడిగారు. స్టోర్ రూంలో ఉన్న నిత్యావసరాలను తనిఖీ చేశారు. పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. భోజనశాలలో విద్యార్థులకు వండిన అన్నం, కూరలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్టోర్ రూమ్ లో సరిపోను నిత్యావసరాలను అందుబాటులో ఉంచాలన్నారు. కూరగాయలను ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని, విద్యార్థులకు అందించే భోజన పదార్థాలు తాజాగా, వేడిగా, రుచికరంగా ఉండాలని వార్డెన్ ను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని ఏఎన్ఎం ను ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమకళ, దామెర ఎంపీడీవో కల్పన, ఏటిడివో రూపాదేవి, ఏవో నాగ సాగర్, ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డి, వార్డెన్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 24 (తీన్మార్ న్యూస్): బూర్గంపాడు మండలంలోని మొరంపల్లి బంజర మీసేవ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు మరియు టీజీటీఎస్ డిస్టిక్ మేనేజర్ తో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇతనికి లో భాగంగా మీ సేవ కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయా? సిబ్బంది పనితీరు, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులపై ఎలా స్పందిస్తున్నారు మరియు సమయపాలన పాటిస్తున్నారా లేదా అన్న విషయాలను పరిశీలించారు. మీసేవ కేంద్రంలో ఉన్న రికార్డులను, ఫైలింగ్ విధానాలను ఈ సందర్భంగా తనకే చేశారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త సేవలపై మీసేవ సిబ్బంది నీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో నిత్యం ముడిపడి ఉన్న మీ సేవ కేంద్రాలు ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. దీనిలో భాగంగా ప్రజలకు వేగవంతమైన సేవలు, సౌకర్యాలు కల్పించాలన్నారు. మీసేవ కేంద్రాలలో నిర్వాహకులు అదనంగా రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# జిల్లా కేంద్రంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

### బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి



ములుగు, జూలై 24 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ములుగు జిల్లా కేంద్రంలోని ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి అధ్యక్షతన గాంధీ పార్క్ వద్ద కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి హాజరై జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. తదనంతరం ములుగు జిల్లా కేంద్రంలో బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి గారు మాట్లాడుతూ ఉద్యమ నేత తెలంగాణ అభివృద్ధి ప్రదాత కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ తెలంగాణకు భవిష్యత్ ఆశా కిరణం కేటీఆర్ అని కొనియాడారు. కేటీఆర్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేటీఆర్ నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. ములుగు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రధాన కూడల్లో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కటింగ్, అన్నదానం, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోరిక పోమ నాయక్, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, జిల్లా నాయకులు వేములపల్లి బిక్షపతి, మాజీ మండల అధ్యక్షుడు గరిగే రఘు, మాజీ ఎంపిటిసి గండి కుమార్, మాజీ సర్పంచ్ సానికొమ్ము ఆదిరెడ్డి, దాసరి రమేష్, మాజీ ఆత్మ చైర్మన్, దుర్గం రమణయ్య, పార్టీ నాయకులు, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, దొడ్డ వెంకటరెడ్డి, కవ్వంపల్లి బాబు, బైకని సాగర్, ఎండి లియాఖత్ అలీ, రాజ హుస్సేన్, భూక్య అమర్ సింగ్, బైకని ఓదెలు, నేరెళ్ల శంకర్, గడ్డమీద భాస్కర్, దూడబోయిన శ్రీనివాస్, మెరుగు సంతోష్, ఉయ్యాల భద్రయ్య, ఎండి నాజర్ ఖాన్, బల్గూరి నవీన్, మొబ్బిన్, యాకూబ్, ఇరూపవిజయ, నునావత్ రాజశేఖర్, పాడియా చంటి, కోడిపాక మహేందర్, సురేష్ రెడ్డి, కవ్వంపల్లి రాజు, జెట్టి పున్నం, బుట్టి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవీణ కవిత సంపుటిని జంగా రాఘవ రెడ్డికి అందచేసిన డా. వెంకటయ్య గౌడ్



కాజిపేట, జూలై 24 (తీన్మార్ న్యూస్ ): సమాజంలోని సామాజిక రుగ్మతల్ని తొలగించడానికి ఎన్నో నాటికలను రచనలను రచించిన వ్యక్తి డాక్టర్ పెద్ది వెంకటయ్య గౌడ్. తెలంగాణా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కాజిపేట మండలం మడికొండకు చెందిన కాకతీయ యూనివర్సిటీ, ఆర్ట్స్ సైన్సు కళాశాల అసిస్టెంట్ ప్రొఫేసర్, తెలంగాణా రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న డాక్టర్ పెద్ది వెంకటయ్య గౌడ్ తాను రచించిన విశ్వవీణ కవిత సంపుటిని ఈ రోజు తెలంగాణా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డిని కలిసి అందచేసారు. ఈ సందర్బంగా డాక్టర్ పెద్ది వెంకటయ్య గౌడ్ గారిని శ్రీ జంగా రాఘవ రెడ్డి గారు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పెద్ది వెంకటయ్య గారు ప్రసిద్ధ కవిగా తెలుగు సాహిత్య లోకంలో తనదిన ముద్ర వేసుకున్నారని, స్పందన కళానికేతన్ సంస్థను స్థాపించి సాహిత్య కార్యక్రమాల్ని సమాజంలోని సామాజిక రుగ్మతల్ని తొలగించడానికి ఎన్నో నాటికలని రచించిన పెద్ది వెంకటయ్య గౌడ్ ను సన్మానించడం ఆనందంగా ఉందని ఇలాంటి రచనలు మరెన్నో రచించాలని కోరుతూ వారికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు యాదవ్, యాదవ రెడ్డి, రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, జూలై 24 (తీన్మార్ న్యూస్): ప్రజలందరు రోడ్ భద్రత నియమాలని పాటించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. రోడ్ సేఫ్టీ పైన గురువారం డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ లతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రివ్యూ చేసారు. ఈ సందర్బంగా కలెక్టర్ వివిధ శాఖలకు చెందిన అధికారులతో ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలను, వాటి నివారణకు తీసుకోవలిసిన చర్యలను చర్చించారు. వాహనదారులు బైక్‌పై వెళ్లినప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రాంగ్ రూట్‌లో ప్రయాణించరాదన్నారు. గ్రామాల లలో మూల మలుపుల వద్ద రోడ్ క్లియర్ గా కనపడేలా ఉండాలన్నారు. అవసరమైన చోట సైన్, కాషన్ బోర్డ్స్, లైటింగ్ పెట్టాలన్నారు. గతంలో మీటింగ్ జరిగిన నాటి నుండి నేటి వరకు రోడ్ ప్రమాదాలు చాలా వరకు తగ్గాయాని అస్సలు జరగకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయముగ పని చేయాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలను నడపాలని, లేకుంటే లైసెన్స్‌లను రద్దు చేయడమే కాకుండా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున మరింత ఫోకస్ పెట్టాలన్నారు. లో లెవల్ కాజ్ వే ల వద్ద, ఎప్పటికప్పుడు మానటరింగ్ చేయాలన్నారు. వర్షాలు పడినప్పుడు గత మూడు సంవత్సరాలలో ఎక్కువగా ఎక్కడ ప్రమాదాలు జరిగాయో తెలుసుకొని అక్కడ మరిన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు ఏమైన సంఘటనలు జరిగితే వెంటనే సమాచారం అందించేలా యువత కి అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో పోలీస్, ఆర్టీఏ, ఎక్సైజ్, ఆర్ అండ్ బి, పి ఆర్,రెవిన్యూ, నేషనల్ హై వే కి సంబందించిన అధికారులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

- సిఎం రేవంత్ వైఖరిలో మార్పేనిదర్శనం
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరంలపై నత్తనడక విచారణలు
- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ విమర్శలు



**హైదరాబాద్, జూలై 24:** తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ – కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాల అసలైన రూపం బయటపడిందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ప్రకటన విడుదల చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం తదితర కేసులపై నత్తనడక విచారణలు రేవంత్ చిత్తశుద్ధిపై అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. ఇందులో ఆమె అనేక అంశాలపై తనదైన శైలిలో వివరించారు. రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే 'హైడ్ అండ్ సీక్' రాజకీయ నాటకం కొనసాగుతోందని, రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఫోన్ ట్యాపింగ్, వ్యక్తిగత నిఘా, గోప్యత ఉల్లంఘనలపై రేవంత్ రెడ్డి తీవ్రంగా ఆరోపణలు చేశారన్నారు. తనతో పాటు తన కుటుంబం ఫోన్లు ట్యాపింగ్ కు పాల్పడ్డారని మాట్లాడారని.. కానీ, ఇప్పుడు ఆయన అవన్నీ మరిచినట్టుగా, ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటే తనకు నోటీసులు వచ్చేవి కదా అనే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. అలాంటప్పుడు గతంలో రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలు నాటకమా..? లేక ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీతో కుదిరిన ప్యాకేజీ డీలే కారణమా..? అనే అనుమానం కలుగుతోందని అన్నారు. బీఆర్ఎస్–కాంగ్రెస్ మధ్య ప్యాకేజీ బేరాలు కుదిరాయనడానికి ఇది స్పష్టమైన నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ – బీఆర్ఎస్ పార్టీలు ప్రజల ముందు కేవలం మాటల యుద్ధం చేసుకుంటూ కుమ్ములాటలు చేసుకుంటూ, చీకట్లో ప్యాకేజీలు కుదుర్చుకుంటు–న్న విషయం మరోసారి స్పష్టమైందన్నారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టు కుంభకోణంపై ఇప్పటికే కేంద్ర వ్యవస్థలు సంచలన విషయాలను బయట పెట్టాయన్నారు. ఈ విషయంలో నాడు పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ కుటుంబం వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని, సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసి.. అధికారంలోకి వచ్చాక అదే బీఆర్ఎస్ పార్టీకి రక్షణ కవచంగా మారారన్నారు. రూ. 38,000 కోట్లతో ప్రారంభించిన కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ. 1.2 లక్షల కోట్లకు పెంచిన సంగతి తెలిసిందేనని.. వేల కోట్లు– వృథా చేసినట్లు– కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలు స్పష్టంగా పేర్కొన్నాయి. ఈ ప్రాజెక్టులో టెండర్ల మంజూరు, పునర్నిర్మాణ ఖర్చులు, నిర్మాణ వైఫల్యాలపై సంపూర్ణ విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క అడుగైనా ముందుకు వేయకుండా, ఈ కేసును నీరుగార్చే కుట్రలకే పాల్పడుతోందన్నారు. గత 19 నెలలుగా కాళేశ్వరం అవినీతి దర్యాప్తు పేరుతో కాలయాపన చేస్తూ.. అసలు దోషులను అరెస్ట్ చేయకుండా విమర్శలకే పరిమితమైందని పేర్కొన్నారు. ఇప్పటి–కై–నా కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో సీబీఐ విచారణకు కోరి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మాత్రమే కాదు.. కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగు చూసిన డ్రగ్స్ కేసులు, విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవినీతి, ఫార్ములా ఈ రేసింగ్ కేసులో నిధుల మళ్లింపు, ల్యాండ్ స్కాంలు, ఉద్యోగ నియామకాలలో చోటుచేసుకున్న అవకతవకలు.. ఈ కేసులన్నింటిపై విచారణ చేపడతామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు అసలు దోషులను పట్టుకున్న పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ కుటుంబంతో కుమ్మక్కై అవినీతికి కవచంగా మారిందని తెలిపారు.

# యువత, విద్యార్థులకు సమగ్ర శిక్షణ

## పోటాపోటీగా జాగృతి, బీఆర్ఎస్ కార్యక్రమాలు

## 26న కొంపల్లిలో జాగృతి, నాచారంలో బిఆర్ఎస్ శిక్షణ



హైదరాబాద్, జూలై 24: తెలంగాణలో రాజకీయ, సామాజిక చైతన్యాన్ని మరింత పెంచేందుకు బిఆర్ఎస్, జాగృతి సంస్థలు వేర్వేరు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నారు ఈ నెల 26న రెండు కీలక కార్యక్రమాలు జరగనున్నాయి. ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి సంస్థ యువత, మహిళలను నాయకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్‌లో లీడర్ శిక్షణ తరగతులను నిర్వహిస్తోంది. అదే రోజు, భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాచారంలోని ఓ కన్వెన్షన్‌లో రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ రెండు కార్యక్రమాలు రాష్ట్రంలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడనున్నాయి. తెలంగాణ జాగృతి సంస్థ, ఎమ్మెల్సీ కవిత నాయకత్వంలో యువత, మహిళలను బలమైన నాయకులుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్‌లో జరిగే ఈ కార్యక్రమం ద్వారా నాయకత్వ లక్షణాలను, సామాజిక సమస్యలపై అవగాహన, నిర్ణయాధికార నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ సమాజంలో మార్పు తీసుకురావాలంటే, యువత, మహిళలు నాయకత్వ బాధ్యతలు తీసుకోవాలని కవిత పేర్కొన్నారు. ఈ శిక్షణలో పాల్గొనే వారికి నాయకత్వం, కమ్యూనికేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం తో పాటు, తెలంగాణ సంస్కృతి, చరిత్ర, రాజకీయాలపై అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని యువతకు స్ఫూర్తినిచ్చే వేదికగా ఉంటుందని నిర్వాహకులు ఆశిస్తున్నారు. అదే రోజు నాచారంలోని కన్వెన్షన్‌లో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు ప్రధాన వక్తలుగా పాల్గొననున్నారు. యువ విద్యార్థులను రాజకీయంగా చైతన్యవంతం చేయడం, వారి సమస్యలను అర్థం చేసుకోవడం, రాష్ట్ర అభివృద్ధిలో వారి పాత్రను బలోపేతం చేయడమే ఈ సమావేశం లక్ష్యం. విద్య, ఉపాధి, సామాజిక న్యాయంపై చర్చలు జరపడంతో పాటు విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇస్తారు.



# రష్యాలో ఘోర విమాన ప్రమాదం

## 49మందితో వెళుతున్నట్లు గుర్తించిన అధికారులు

మాస్కో, జూలై 24: రష్యాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 49 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం అమూర్ ప్రాంతంలో కుప్పకూలింది. తొలుత ఈ విమానం అదృశ్యమైనట్లు– వార్తలు రాగా.. కాసేపటికే అది కూలిపోయినట్లు– అధికారులు నిర్ధరించారు. ఏటిసి నుంచి సంబంధాలు తెగిపోగా ఎక్కడ అదృశ్యం అయ్యిందా అన్న ఆందోళన నెలకొంది. అంతలోనే కూలిపోయినట్లు సమాచారం అందింది.అంగారా ఎయిర్‌లైన్‌కు చెందిన ఏఎన్–24 విమానం గురువారం ఉదయం బ్లాగోవెష్‌చెన్స్క్ నుంచి చైనా సరిహద్దుల్లో ఉన్న టిండా ప్రాంతానికి బయల్దేరింది. మరికొద్ది సేపట్లో విమానం ల్యాండ్ కావాల్సి ఉండగా.. ఉన్నట్టుండి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌తో సంబంధాలు తెగిపోయాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎమర్జెన్సీ సర్వీసెస్‌ను సిద్ధం చేశారు. విమానం కోసం గాలించగా.. గమ్యస్థానానికి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో అది కూలిపోయినట్లు గుర్తించారు. దీంతో అందులో ఉన్నవారంతా మరణించి ఉంటారని భావిస్తున్నారు. ఘటనా స్థలంలో పెద్దఎత్తున మంటలు ఎగిసిపడుతున్నాయి. రెస్క్యూ సిబ్బంది అక్కడికి చేరుకునేందుకు యత్నిస్తున్నారు. ఈ విమానం తొలుత ల్యాండింగ్‌కు ప్రయత్నించగా.. పరిస్థితులు అనుకూలించలేదని తెలిసింది. రెండోసారి ల్యాండింగ్ చేసేందుకు ప్రయత్నిస్తుండగా.. రాడార్ నుంచి సంబంధాలు తెగిపోయి గల్లంతై కూలినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో విమానంలో 43 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. ప్రయాణికుల్లో ఐదుగురు చిన్నారులు ఉన్నట్లు రష్యన్ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రాణనష్టంపై ఇంకా వివరాలు తెలియరాలేదు. అయితే ఎవరు కూడా బతికి ఉండరిన తెలుస్తోంది. ఈ ఘటనపై పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

# బీసీ ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటే దేశవ్యాప్త ఉద్యమం

## రాహుల్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం : మహేశ్ కుమార్ గౌడ్



**న్యూఢిల్లీ, జూలై 24:** బీసీ బిల్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సి అనివార్యతను కాంగ్రెస్ పెద్దలకు సీఎం రేవంత్ బృందం వివరించింది. ఈ సందర్భంగా ముఖ్యంగా కులగణన తీరుతెన్నులపై రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు. ఏయే కులాలు ఎంత శాతం ఉన్నాయో అడిగారు. ఎస్సీ, ఎస్టీ జనాభా ఎంత ఉందో ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. కులగణన విధానంపై పూర్తిగా సమాచారం తీసుకున్నారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన బీసీ బిల్లు ఆర్డినెన్స్ ను కేంద్రం ఒప్పుకోకపోతే దేశ వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. బీసీ బిల్లుపై బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని అన్నారు. బీఆర్ఎస్ 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో తగ్గించి మోసం చేశారని విమర్శించారు. ఢిల్లీలో మల్లికార్జున ఖర్గే నివాసంలో జరిగిన కీలక సమావేశం అనంతరం తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుల సర్వే విధివిధానాలు, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలపై చర్చించామన్నారు. అలాగే తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయ బద్దంగా చేసిన తీరుపై పార్టీ అగ్ర నేతలకు వివరించామని, రెండు గంటలపాటు సమావేశం జరిగిందన్నారు. మేం ఇచ్చిన సమాచారాన్ని రాహుల్ గాంధీ, ఖర్గే విన్నారని, కేంద్రంలో పెండింగ్లో ఉన్న బిల్లులపై వారికి వివరించామన్నారు. గవర్నర్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి వచ్చిన బిల్లులు ఇక్కడ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీని కోసం రాష్ట్రం పంపిన బిల్లుల ఆమోదానికి కేంద్రంతో పోరాడాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఇంకా సుప్రీం కోర్టు రిజర్వేషన్ల క్యాప్ ను తొలగించేందుకు కేంద్రం పై ఒత్తిడి తెచ్చేలా పార్లమెంట్ లో పోరాడాలని కోరినట్లు తెలిపారు. మొత్తానికి తెలంగాణ ప్రభుత్వం చేయాల్సింది చేసింది.. కేంద్రం వద్ద పెండింగ్ లో ఉందని పేర్కొన్నారు. మరోవైపు, బీజేపీ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉందన్నారు. శాసనసభలో బీజేపీ ఓటు– వేసింది.. కానీ, కేంద్రం వద్దకు వచ్చే సరికి బీజేపీ యూటర్న్ తీసుకుందని తెలిపారు. దీనిపై 9వ షెడ్యూల్ లో చర్చ జరిపేందుకు కేంద్రంపై ఒత్తిడి తెస్తామన్నారు. అంతేకాకుండా తాము ఇండియా కూటమిలో ఉన్న అన్ని పార్టీల నేతలతో మాట్లాడుతామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ఎంపీలకు కుల గణనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు ఇస్తారని ఆయన తెలిపారు. తెలంగాణ రోల్ మోడల్ గా మారిందని.. ఒకవేళ కేంద్రం ఆమోదం తెలపకుంటే.. రాహుల్ నేతృత్వంలో ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు.



# కేటీఆర్‌కు సీఎం జన్మదిన శుభాకాంక్షలు

## ఎక్స్ వేదికగా రేవంత్, కవిత విషెస్


## తెలంగాణ భవన్‌లో కేక్ కట్ చేసిన కెటిఆర్

**హైదరాబాద్, జూలై 24:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని కోరారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈమేరకు తెలంగాణ సీఎంవో అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు. అలాగే కేటీఆర్‌కు ఆయన చెల్లెలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'అన్నయ్య.. కేటీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలివచ్చి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలిపారు. వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనను అభిమానించే వారి ప్రేమ, ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ తన తల్లిదండ్రులు కేసీఆర్, శోభ ఆశీర్వాదం తీసుకున్నారు. తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి వెళ్లి కేసీఆర్‌ను కలిశారు.

# ఫోన్ ట్యాపింగ్ చేసిందే మీరు

## తప్పలను కప్పిపుచుకునేందుకు సీఎంపై నిందలా

## బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ ఆది శ్రీనివాస్



**హైదరాబాద్, జూలై 24:** ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్లు భారత రాష్ట్ర సమితి నేతలు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని.. ఆ అవసరం తమ నాయకుడు, సీఎం రేవంత్‌రెడ్డికి లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బిఆర్ఎస్ తాము చేసిన పనులు ఇతరులు చేస్తారని భ్రమిస్తున్నారని మండిపడ్డారు. తమ హయాంలో చేసిన ఫోన్ ట్యాపింగ్‌పై సమాధానం చెప్పాలన్నారు. వారి తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కొత్త డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ సమర్థుడని చెప్పారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజాస్వామ్యం ఉన్న పార్టీ మాది. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వం. మా మంచి పాలనను ఓర్వలేక విష ప్రచారం చేస్తున్నారు. ప్రతిపక్ష పాత్ర కూడా కేసీఆర్ సరిగా నిర్వహించలేక పోతున్నారు. ఇప్పటికే భారాసకు ప్రజలు బుద్ధి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇదే జరుగుతుంది. ఫామ్‌హౌస్‌కే పరిమితమవుతూ విమర్శించడం సరికాదు. మీలా ట్యాపింగ్‌తో రాజకీయాలు చేయాల్సిన అవసరం మా ముఖ్యమంత్రికి లేదు. మాకు మా నాయకుల మీద నమ్మకం, విశ్వాసం ఉంది. గత ప్రభుత్వంలో భార్యాభర్తలు, సినీతారలు, జడ్జిలు మాట్లాడిన కాల్స్ ట్యాప్ చేశారని ఆది శ్రీనివాస్ అన్నారు. ఇవన్నీ త్వరలోనే బట్టబయలు అవుతాయన్నారు. వీటికి సమాధానం చెప్పాలన్నారు.

# వర్షాల వేళ గర్భిణికి అవస్థలు

## పురిటి నొప్పలు రావడంతో భుజాలపై వాగు దాటించిన పెద్దలు

**ములుగు, జూలై 24 :** సరైన రోడ్డు సౌకర్యం లేక గిరిజన గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న వైనం మరోటి వెలుగులోకి వచ్చింది. ఇక వర్షాకాలం వచ్చిందంటే చాలు వాళ్ల కష్టాలు వర్ణణాతీతం. గర్భిణిని ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులుఆమెను ఎత్తుకుని వాగు దాటించారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం బంధాల గ్రామపంచాయతీ పరిధి అల్లిగూడెం గ్రామానికి చెందిన గుమ్మడి కృష్ణవేణి అనే మహిళ నిండు గర్భిణి. ఆమెకు గురువారం తెల్లవారుజామున పురిటి నొప్పులు మొదలయ్యాయి. కుటు–ంబసభ్యులు, గ్రామస్థులు ఉధృతంగా ప్రవహిస్తున్న కిన్నెరసాని వాగులో ఆ మహిళను భుజాలపై మోసుకుంటూ వెళ్లి వాగు దాటించారు. ఈ సీజన్‌లో ఆస్పత్రికి వెళ్లాలంటే సుమారు 30 కిలోమీటర్ల దూరం ప్రయాణించి మండల కేంద్రానికి వెళ్లాల్సిందే. అక్కడికి చేరుకోవాలంటే మాత్రం అల్లిగూడెం– నర్సాపూర్ మార్గమధ్యలో ఉన్న కిన్నెరసాని వాగు దాటాల్సిందే. ప్రభుత్వం ఇప్పటి–కై–నా స్పందించి ఈ వాగుపై వంతెన నిర్మించాలని వారు కోరుతున్నారు.






# డబుల్ ఇంజన్ లేకుంటే పట్టించుకోరా?

రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం లేకుంటే.. అక్కడ అభివృద్ధి పనులు సాగవా? అక్కడి ప్రజలను దేశప్రజలుగా బిజెపి చూడడం లేదా.. రాష్ట్రం ఏదైనా బిజెపి అధికారంలో ఉండి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సహకారం అందిస్తారా? ఇప్పుడు తెలంగాణ విషయంలో అదే కనిపిస్తోంది. ఎపితో పోలిస్తే తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండొచ్చు గాక..ప్రజలను పీడించడం ఎందుకు. పథకాలను ఆపడం ఎందుకు.. నిధులను ఆపడం ఎందుకు.. గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలోనూ... ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ ఇదే జరుగుతోంది.అవినీతి జరిగితే చర్యలు తీసుకోరు. కేవలం విమర్శలు చేసి ఊరుకుంటున్నారు. ఇలా చేయబట్టే కాళేశ్వరం విషయంలో లక్షకోట్లు తెలంగాణ ప్రజలు మునిగారు. ఇక ఎపిలో ఈ ఏడాదిలో నిధులు వరదలా పారుతున్నాయి. కేంద్రమంత్రులు ఎపికి క్యూ కట్టారు. వరాలు కోరుడు ఆలస్యం అన్నట్లుగా అన్నీ నెరవేరు–స్తున్నారు. అక్కడి కేంద్రమంత్రులు నిలబడి సమస్యలను ప్రస్తావిస్తూ.. పరిష్కారాలు వెదుకుతున్నారు. దీనికి ఎవరికీ అభ్యంతరం లేదు. అక్కడా అభివృద్ధి జరగాల్సిందే. కానీ తెలంగాణను వెనకేయడం మాత్రం సరికాదు. కానీ తెలంగాణలో మాత్రం ఇద్దరు కేంద్ర మంత్రులు దుమమెత్తి పోయడానికే ఉన్నారు. నిరంతరాయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టడానికే సరిపోతోంది. రాజకీయంగా తిట్టు ఎలా ఉన్నా...ఢిల్లీ స్థాయిలో నిలబడి తెలంగాణకు రావాల్సిన నిధులు, పనులను సాదించాల్సి ఉంది. కానీ బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అలా చేయడం లేదు. నిస్సిగ్గుగా.. నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిస్తున్న విక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. మొన్నటి బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చుట్టూ తిరుతామని, అభివృద్ధి వేరు, రాజకీయాఆలు వేరని సిఎం రేవతం పదేపదే చెబుతున్నారు. ఏనాడు కూడా రాష్ట్రానికి సంబంధించిన పనులు, నిధులపై సిఎం రేవంత్తో ఇద్దరు కేంద్రమంత్రులు చర్చించలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద బిజెపియేతర రాష్ట్రాల పరిస్థితి ఇలాగే ఉందేమో. అధికారంలో తాము లేకపోతే పట్టించు కోబోమని చెప్పకనే చెబుతున్నారు. అలాగే పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పడంలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఎలాంటి చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడ లేదు. ఉద్యోగాలు సృష్టిస్తామన్న మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలన్నీ డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. పాలమూరు–రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడడంలేదు. తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్లో తెలంగాణ కు కేంద్రం మొండిచేయి చూపడంతో పాటు, అనేక పనులను పెండింగ్లో పెడుతున్నారు. కంటోన్మెంట్ నుంచి కరీంనగర్,నిజామాబాద్ రోడ్ల విస్తరణ 12 ఏళ్లయినా ముందుకు సాగడం లేదు. విభజన సమస్యలకు చాపచుట్టేశారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించక పోవడం దారుణం కాక మరోటి కాదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోవడంలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలను పక్కన పడేశారు. తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదు. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటడంలో కేంద్రమంత్రులు ముందు నిలబడాలి. తెలంగాణ ఫస్ట్..తరవాతే రాజకీయం అన్నది పంథా కొనసాగాలి. ఇక్కడ కాంగ్రెస్ ఉన్నా, రేపు బిజెపి వచ్చినా అభివృద్ధి జరగాలి.

# భారత టెక్కీలను దూరం పెట్టండి

- అమెరికన్లకు ఉద్యోగాలపై ఫోకస్ పెట్టాలి
- గూగుల్, మైక్రోసాఫ్ట్‌కు ట్రంప్ సూచన

**వాషింగ్టన్, జూలై 24:** గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టుబడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు. అమెరికాలో ఉదారమైన ప్రయోజనాలను పొందుతూ చైనాలో కర్మాగారాలను నిర్మిస్తున్నాయని అమెరికా దిగ్గజ కంపెనీలపై ట్రంప్ మండిపడ్డారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ సహా కొన్ని కంపెనీలు అక్కడ భారత్ నుంచి ఉద్యోగులను నియమించుకుంటున్నాయని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలో తమ పరిశ్రమలను నిర్మించడం, అక్కడ భారత్ కు చెందిన కార్మికులను నియమించుకోవడం ద్వారా సదరు అమెరికా కంపెనీలు అమెరికన్ల విశ్వాసాన్ని కోల్పోయాయని అన్నారు. తన హయాంలో ఇక ఆ రోజులు ముగిసిపోయి నట్టేనని చెప్పిన ట్రంప్.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో గెలవడానికి దేశభక్తి కావాలన్నారు. ఏఐ రంగంలో అమెరికాను మొదటి స్థానంలో ఉంచాలని టెక్ కంపెనీలను ట్రంప్ కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో విజయం సాధించడానికి



సిలికాన్ వ్యాలీ లోపల, వెలుపల కొత్త దేశభక్తి, జాతీయ విధేయత అవసరమని ట్రంప్ సూచించారు. అమెరికా టెక్ పరిశ్రమ చాలా కాలం వరకు రాడికల్ గ్లోబలిజాన్ని అనుసరించిందని.. ఇది మిలియన్ల మంది అమెరికన్లకు అపనమ్మకాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా వైట్ హౌస్ యాక్షన్ ఎ÷–లాన్ సహా కృత్రిమ మేధకు సంబంధించిన మూడు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. ఈ సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికా కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లూప్రింట్ ను విడుదల చేశారు. కీలక సాంకేతిక పరిజ్ఞానంలో చైనాపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నంలో పర్యావరణ నిబంధనలను సడలించడం, మిత్రదేశాలకు కృత్రిమ మేధ ఎగుమతులను విస్తరించడం లక్ష్యంగా ఈ కొత్త కృత్రిమ మేధ బ్లూప్రింట్ ను ట్రంప్ విడుదల చేశారు. 21వ శతాబ్దాన్ని.. ఏఐ నిర్వచించే పోరాటంగా అభివర్ణించిన ట్రంప్.. చైనాతో సాంకేతిక ఆయుధ పోటీని వివరిస్తూ ఈ ప్రణాళికను విడుదల చేశారు.



# భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

లండన్ : భారత్–బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు ఇరు దేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా. ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్–బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్–2035 లక్ష్యంగా సాగు తున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్తపుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీ–లు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తున్నాయి. పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్–బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు.. ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... ఆదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్–బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. స్టార్మర్ భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇదిలావుంటే బ్రిటన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఎఫ్‌టీ–ఏపై సంతకాల అనంతరం ఇరుదేశాల నేతల ఉమ్మడి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర పరిణామం చోటు–చేసుకుంది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆంగ్లంలో ప్రసంగిస్తుండగా.. దాన్ని అనువదిస్తున్న హిందీ ట్రాన్స్‌లేటర్ కాస్త ఇబ్బంది పడ్డారు. దీన్ని గుర్తించిన ప్రధాని మోదీ.. ఇబ్బంది పడకండి. అక్కడక్కడ ఇంగ్లీష్ పదాలను ఉపయోగించొచ్చు. దాని గురించి చింతించకండి అని పేర్కొన్నారు. జరిగిన దానికి అనువాదకురాలు క్షమాపణలు చెప్పగా.. పర్లేదరటూ పరిస్థితిని చక్కదిద్దారు. ఇదంతా గమనించిన బ్రిటన్ ప్రధాని స్టార్మర్ చిరునవ్వులు చిందించారు. 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం' పేరుతో చేసుకున్న ఒప్పందంపై ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు సంతకాలు చేశారు. దీని ద్వారా భారత్– బ్రిటన్ ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు– ఇరుదేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా.

# ముంబయి బాంబు పేలుళ్ల కేసు

## మహారాష్ట్ర హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే

**న్యూఢిల్లీ, జూలై 24:** 2006 ముంబయి బాంబు పేలుళ్ల కేసులో 12మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు గురువారం స్టే విధించింది. హైకోర్టు తీర్పును ఒక ఉదాహరణగా పరిగణించరాదని జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులోని నిందితులందరికీ నోటీసులను జారీ చేసింది. అయితే నిందితులను జైలు నుండి విడుదల చేయడాన్ని నిలిపివేయలేదు. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పిటిషన్ దాఖలు చేసింది. 2006 జులై 11న ముంబయిలోని ప్రత్యేక లోకల్ ట్రైన్‌లో 11నిమిషాల వ్యవధిలో ఏడు బాంబు పేలుళ్లు జరిగాయి.ఈ ఘటనలో 180మందికి పైగా మరణించారు. ముంబై శివారు వెస్టర్న్ లోకల్ రైళ్లలో జులై 11, 2006న జరిగిన ఏడు పేలుళ్లు భారతదేశ చరిత్రలో అత్యంత ఘోరమైన ఉగ్రవాద దాడుల్లో ఒకటిగా నిలిచాయి. సాయంత్రం రద్దీ సమయంలో జరిగిన ఈ దాడుల్లో 189 మంది ప్రాణాలు కోల్పోగా, 820 మందికి పైగా గాయపడ్డారు. ఈ కేసులో 12 మంది నిందితులను మహారాష్ట్ర యాంటీ ట్రరిజం స్క్వాడ్ అరెస్టు చేసి, స్పెషల్ కోర్టు వారిని దోషులుగా తేల్చింది. ఐదుగురికి మరణశిక్ష, మిగిలిన ఏడుగురికి జీవిత ఖైదు విధించారు. అయితే, బాంబే హైకోర్టు ఇటీవల ఈ తీర్పును రద్దు చేస్తూ, నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ కేసును స్వీకరించి, బాంబే హైకోర్టు తీర్పును స్టే చేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ ఎన్.కె. సింగ్ బెంచ్ ముందు వాదిస్తూ, నిందితులను తిరిగి అరెస్టు చేయాలని కోరడం లేదని, కానీ బాంబే హైకోర్టు తీర్పులోని కొన్ని పరిశీలనలు మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ కింద పెండింగ్‌లో ఉన్న ఇతర కేసులపై ప్రభావం చూపవచ్చని వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం కోర్టు, నిందితులను జైలుకు తిరిగి పంపాల్సిన అవసరం లేదని, అయితే హైకోర్టు తీర్పును ఇతర కేసులకు ప్రామాణికంగా పరిగణించరాదని ఆదేశించింది. దీని ప్రకారం, హైకోర్టు తీర్పు ప్రామాణిక విలువను మాత్రమే స్టే చేశారు. జూలై 21న, బాంబే హైకోర్టు జస్టిస్ అనిల్ కిలోర్, జస్టిస్ శ్యామ్ చందక్ బెంచ్, 12 మంది నిందితుల శిక్షను రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్ వారిని దోషులుగా నిరూపించడంలో విఫలమైందని కోర్టు తెలిపింది. అంతేకాక, మహారాష్ట్ర ఆ÷ూ దర్యాప్తు పద్ధతులపై తీవ్ర విమర్శలు చేసింది.

# స్వతంత్రత కోల్పోయిన ఎన్నికల సంఘం

## కర్ణాటకలో చీటింగ్ ఆధారం తమవద్ద ఉంది

## మీడియాతో విపక్షనేత రాహుల్ గాంధీ




**న్యూఢిల్లీ, జూలై 24:** రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఈసీ స్వతంత్రంగా తన పని తాను చేయడం లేదని కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. గురువారం పార్లమెంట్ ఆవరణలో రాహుల్ మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటకలోని ఒక నియోజకవర్గంలో ఈసీ చీటింగ్ చేసిందని.. ఇందుకు సంబంధించిన 100 శాతం ఆధారం తమ పార్టీ వద్ద ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్నాటకలో మేం ఒక నియోజకవర్గాన్ని పరిశీలించగా.. వేల సంఖ్యలో అర్హత లేని కొత్త ఓటర్లను ఈసీ జాబితాలో చేర్చినట్లు గుర్తించామని.. ఇందుకు సంబంధించిన ఆధారం తమ దగ్గర ఉందని ఆరోపించారు. కొన్ని నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు 45, 50, 60, 65, వేల మంది వరకు ఉంటున్నారని అనుమానం వ్యక్తం చేశారు. బీహార్ లో కూడా ఇప్పుడే ఇదే విధమైన మోసానికి ఈసీ పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల సంఘానికి ఒక్కటే చెప్పాలనుకుంటు న్నానని.. ఈ తప్పుల నుంచి మీరు తప్పించుకోలేరు. ఒకవేళ మేం తప్పించుకుంటా మనుకుంటే అది మీ పొరపాటే. తప్పు చేసిన ఏ ఒక్క అధికారిని వదలిపెట్టమని హెచ్చరించారు రాహుల్ గాంధీ. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియ గురించి మీడియా ప్రశ్నించగా పై విధంగా రాహుల్ రియాక్ట్ అయ్యారు. రాహుల్ గాంధీ ఆరోపణలపై ఈసీ రియాక్ట్ అయ్యింది. నిరాధారమైన ఆరోపణలు చేయొద్దని సూచించింది. ఎన్నికల పిటిషన్లపై న్యాయస్థానాల్లో తీర్పు వచ్చే వరకు వేచి చూడాలని చెప్పింది.

# పార్లమెంటులో అదే ప్రతిష్టంభన

**న్యూఢిల్లీ, జూలై 24:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం నాలుగో రోజుకి చేరుకున్నారు. బీహార్‌లోని ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ఎస్ఐఆర్ పై చర్చను నిర్వహించాలని ప్రతిపక్షాలు గత నాలుగు రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ప్లకార్డులు ప్రదర్శించంతో పాటు వెల్‌లోకి దూసుకువెళ్లి నినాదాలు చేపట్టారు. దీంతో స్పీకర్ ఓంబిర్లా సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు. రాజ్యసభ సైతం మధ్యాహ్నానికి వాయిదా పడింది. దీంతో వరుసగా నాలుగో రోజు కూడా ఎలాంటి కార్యక్రమాలు సాగలేదు.

# అనిల్ అంబానీ కార్యాలయాల్లో సోదాలు

**ముంబయి, జూలై 24:** మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీ మరియు ముంబయిలోని రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి చెందిన సంస్థలపై ఇడి గురువారం దాడులు చేపట్టిందని అధికారులు తెలిపారు. భారీ ఆర్థిక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సిబిఐ రెండు ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి ఈ సోదాలు జరుగుతున్నాయి. ఆపరేషన్‌లో భాగంగా ఈ కేసుతో సంబంధం ఉన్న 50కి పైగా సంస్థలపై ఇడి అధికారులు దాడులు చేసి రికార్డులను పరిశీలిస్తోంది. 25మందికి పైగా వ్యక్తులను ప్రశ్నిస్తోంది. సుమారు 35 ప్రదేశాల్లో దర్యాప్తు సంస్థ సోదాలు నిర్వహిస్తున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ప్రణాళికాబద్ధంగా, ముందస్తు ఆలోచనతో రూపొందించిన పథకంతో బ్యాంకులు, వాటాదారులు, పెట్టుబడి దారులు మరియు ప్రభుత్వ సంస్థలను మోసం చేసి ప్రజా ధనాన్ని స్వాహా చేసినట్లు ఇడి ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన సంగతి తెలిసిందే. రుణాలను సులభతరం చేయడానికి యెస్ బ్యాంక్ లిమిటెడ్ మాజీ ప్రమోటర్లు సహా సీనియర్ బ్యాంక్ అధికారులకు లంచం ఇచ్చినట్లు– తెలిపింది. 2017–2019 మధ్య, యెస్ బ్యాంక్ రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూప్ కింద ఉన్న ఆర్ఎఏజిఎ కంపెనీలకు సుమారు రూ.3,000 కోట్ల రుణాలను మంజూరు చేశారని పేర్కొంది. యెస్ బ్యాంక్ ప్రమోటర్లు రుణాలు మంజూరు చేయడానికి ముందు వారి ప్రైవేట్ ఆధీనంలో ఉన్న కంపెనీల్లో చెల్లింపులను తీసుకునేందుకు వీలుగా చట్టవిరుద్ధమైన క్విడ్ ప్రోకో జరిగినట్లు ఇడి స్పష్టం చేసింది.

# ఇంగ్లండ్ దంచుడు

## ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 225/2
## తేలిపోయిన టీమ్ఇండియా పేసర్లు
## భారత్ 358 ఆలౌట్

మాంచెస్టర్ : భారత బ్యాటర్లు పరుగుల కోసం తంటాలు పడ్డ చోట ఇంగ్లండ్ దంచుడు మంత్రాన్ని జపిస్తున్నది. మాంచెస్టర్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్టులో ఆ జట్టు రెండో రోజు బంతితో పాటు బ్యాట్‌తోనూ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఓపెనర్లు బెన్ డకెట్ (100 బంతుల్లో 94, 13 ఫోర్లు), జాక్ క్రాలీ (113 బంతుల్లో 84, 13 ఫోర్లు, 1 సిక్స్) బజ్‌బాల్ ఆటతో అలరించడంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు 46 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. ఒలీ పోప్ (20బి), జో రూట్ (11బి) క్రీజులో ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ ఇంకా 133 రన్స్ వెనుకబడి ఉంది. వికెట్ల వేటలో భారత బౌలర్లు తేలిపోయారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో టీమ్ఇండియా.. ఓవర్‌నైట్ స్కోరు (264/4)కు మరో 94 రన్స్ జోడించి 358 పరుగులకు ఆలౌట్ అయింది. స్టోక్స్ (5/72) ఐదు వికెట్లతో మెరవగా జోఫ్రా ఆర్చర్ (3/73) రాణించాడు.



**లోయరార్డర్ పోరాటం..**

ఇంగ్లండ్ పేసర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో రెండో రోజు భారత్ భారీ స్కోరు చేయడంలో విఫలమైనా లోయరార్డర్ బ్యాటర్లు పోరాడటంతో గౌరవప్రదమైన స్కోరు సాధించింది. రెండో రోజు ఆటలో గిల్ సేనకు రెండో ఓవర్లోనే ఎదురుదెబ్బ తగిలింది. ఆర్చర్.. జడేజా (20)ను ఔట్ చేసి దెబ్బకొట్టాడు. కానీ శార్దూల్ (41), వాషింగ్టన్ (27) ఏడో వికెట్‌కు 48 రన్స్ జతచేయడంతో భారత్ 300 పరుగుల మార్కును అధిగమించింది. అయితే డ్రింక్స్ విరామం తర్వాత స్టోక్స్.. శార్దూల్‌ను ఔట్ చేసి భారత్ 400 టార్గెట్ ఆశలపై నీళ్లు చల్లాడు. శార్దూల్ స్థానంలో తొలిరోజు కాలిగాయంతో క్రీజును విడిచిన రిషభ్ పంత్ (54) బ్యాటింగ్‌కు వచ్చినా లంచ్ విరామం తర్వాత స్టోక్స్ భారత్‌కు మరో షాకిచ్చాడు. క్రీజులో కుదురుకున్న వాషింగ్టన్‌ను ఇంగ్లండ్ సారథి షార్ట్‌బాల్‌తో బోల్తా కొట్టించాడు. అదే ఓవర్లో అన్షుల్ సైతం ఒక్క పరుగు చేయకుండానే కీపర్ స్మిత్‌కు క్యాచ్ ఇవ్వడంతో స్టోక్స్ ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. కాలినొప్పితోనే అర్ధ శతకం పూర్తిచేసిన పంత్.. ఆర్చర్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. అతడే.. బుమ్రాను ఔట్ చేయడంతో భారత ఇన్నింగ్స్ ముగిసింది.

**ధనాధన్ ఆటతో..**

బ్యాటింగ్‌లో ఆదినుంచే దూకుడుగా ఆడింది. భారత బ్యాటర్లు తడబడ్డ చోట డకెట్, క్రాలీ అలవోకగా బౌండరీలు బాదుతూ అలరించారు. ఓవర్‌కు ఐదు రన్‌రేట్‌కు తగ్గకుండా ఆ జట్టు దూకుడు ప్రదర్శించింది. అన్షుల్ వేసిన రెండో ఓవర్లో డకెట్ మూడు బౌండరీలు బాదిన అతడు.. బుమ్రా ఓవర్లోనూ రెండు ఫోర్లు కొట్టాడు. ఆరంభంలో కాస్త నెమ్మదిగా ఆడిన క్రాలీ కూడా సిరాజ్ వరుస ఓవర్లలో రెండేసి బౌండరీలు సాధించడంతో ఇంగ్లండ్ స్కోరు పరుగులు పెట్టింది. టీ విరామానికే ఆ జట్టు 14 ఓవర్లలో 77 రన్స్ చేసింది. అర్ధ శతకాల తర్వాత ఈ జోడీ మరింత జోరు పెంచింది. ఠాకూర్ ఓవర్లో రెండు బౌండరీలు కొట్టిన క్రాలీ.. జడేజాకు ఒక సిక్స్, రెండు బౌండరీలతో స్వాగతం పలికాడు. కానీ డ్రింక్స్ అనంతరం జడ్డూ వేసిన ఓవర్లో అతడు.. స్లిప్స్‌లో రాహుల్‌కు క్యాచ్ ఇవ్వడంతో 166 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. అప్పటికే సెంచరీకి చేరువైన డకెట్.. శతకానికి ఆరు పరుగుల దూరంలో ఉండగా అన్షుల్ బౌలింగ్‌లో సబ్‌స్టిట్యూట్ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్‌కు క్యాచ్ ఇచ్చాడు. అయితే రూట్, పోప్ భారత బౌలర్ల ఆశలపై నీళ్లు చల్లుతూ రెండో రోజును ముగించారు.

### కాలికి గాయమైనప్పటికీ బ్యాటింగ్‌కు వచ్చిన పంత్

ఇంగ్లాండ్‌తో మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ అద్భుతమైన సాహసం చేశారు. కాలి బొటనవేలికి ఫ్రాక్చర్ అయ్యి, వాచిపోయినప్పటికీ, నొప్పిని భరిస్తూనే రెండో రోజు బ్యాటింగ్‌కు దిగాడు. అతని ఈ తెగువకు మైదానంలో ఉన్న ప్రేక్షకులు, కామెంటేటర్లు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చి తమ గౌరవాన్ని చాటుకున్నారు. పంత్ క్రీజులోకి అడుగు పెడుతుండగా అభిమానులు భారీగా చప్పట్లు కొట్టడం, కేకలు వేయడం కనిపించింది. 27 ఏళ్ల పంత్ నిర్ణయాత్మక నాలుగో టెస్ట్ మొదటి రోజు క్రిస్ వోక్స్ వేసిన యార్కర్-లెంగ్త్ డెలివరీని రివర్స్ స్వీప్ చేసే ప్రయత్నంలో కాలి బొటనవేలికి బంతి తగిలింది. దీంతో తీవ్రమైన నొప్పికి గురై మైదానాన్ని వీడాడు. వెంటనే సాక్సులు, షూ తీయగా గాయం నుంచి



రక్తం కారడం మొదలైంది. నొప్పి తీవ్రంగా ఉండటంతో అతన్ని గోల్ఫ్ కార్ట్ లో మైదానం నుండి తీసుకువెళ్లారు. ప్రాథమిక స్కానింగ్‌లో కాలి బొటనవేలికి మైనర్ కాంపౌండ్ ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. దీంతో అతను కనీసం ఆరు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారు. అయితే, బీసీసీఐ అప్పటికే ఒక ప్రకటనలో పంత్ ఈ టెస్ట్ మిగిలిన రోజుల్లో వికెట్ కీపింగ్ చేయడని, ఆ బాధ్యతలను ధ్రువ్ జురెల్ స్వీకరిస్తాడని తెలియజేసింది. గాయం తీవ్రంగా ఉన్నప్పటికీ, జట్టు అవసరాల దృష్ట్యా పంత్ రెండో రోజు బ్యాటింగ్‌కు వచ్చే అవకాశాన్ని బీసీసీఐ పరిశీలించింది. పంత్ నొప్పితో నడుస్తున్నప్పటికీ, జట్టు కోసం క్రీజులో నిలబడాలనే అతని పట్టుదల నిజంగా ప్రశంసనీయం. ఈ గాయం కారణంగా అతను సిరీస్‌కు దూరం అయ్యే ప్రమాదం ఉందని కూడా వార్తలు వచ్చాయి. పంత్ గాయపడినప్పటికీ బ్యాటింగ్‌కు రావడాన్ని అందరూ అభినందించారు. అయితే, శార్దూల్ ఠాకూర్ కూడా తన 88 బంతుల్లో 41 పరుగుల కీలక ఇన్నింగ్స్‌తో అంతే ప్రశంసలు అందుకున్నాడు.




# సెప్టెంబర్‌లో ఆసియా కప్!

## దుబాయ్‌లో నిర్వహించేందుకు ప్లాన్

క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్. 2025 ఆసియా కప్‌పై ఓ స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. ఈ టోర్నీ నిర్వహణపై కొంత కాలంగా గందరగోళం నెలకొనగా గురువారం సస్పెన్స్ వీడింది. తాజాగా జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో బీసీసీఐ పెద్దలు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. అయితే వచ్చే ఏడాది టీ20 వరల్డ్‌కప్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ టోర్నీని నిర్వహించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఈ టోర్నీకి సంబంధించిన ఆతిథ్య హక్కులు బీసీసీఐ వద్దే ఉన్నాయి. అయినప్పటికీ పలు కారణాల వల్ల తటస్థంగా దుబాయ్ వేదికగా సెప్టెంబర్‌లో ఈ టోర్నీని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారికంగా ప్రకటన వచ్చే ఛాన్స్ ఉన్నట్లు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. ఇటీవల పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల కారణంగా ఈ టోర్నీపై సందిగ్ధం నెలకొంది. అసలు టోర్నీ ఉంటుందా అనే రేంజ్‌లో కాంట్రవర్సీ అయ్యింది. దాదాపు భారత్ ఈ టోర్నీలో పాల్గొనదని వార్తలు వచ్చాయి. పాకిస్థాన్‌తో ఏ టోర్నీలోనైనా అసలు మ్యాచ్ ఆడడం అసాధ్యం అని ప్రచారం సాగింది. అయితే అవన్నీ అవాస్తవమని బీసీసీఐ మెంబక్ ఈ ప్రచారాన్ని కొట్టి పడేశారు. తాజాగా ఆసియా కప్‌పై క్లారిటీ వచ్చేసింది. ఈసారి టోర్నీ టీ20 ఫార్మాట్లో జరగనుంది. అంతేకాకుండా ఈ టోర్నీ భారత్- పాకిస్థాన్ మధ్య కూడా మ్యాచ్ ఉండనున్నట్లు ఆసియా క్రికెట్ కౌన్సిల్ మెంబర్ ఒకరు చెప్పారు. దీంతో క్రికెట్ ఫ్యాన్స్‌లో జోష్ వచ్చేసింది. సెప్టెంబర్ రెండో వారంలో ఈ టోర్నీ ప్రారంభం కానున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే త్వరలోనే ఈ టోర్నీ తేదీలను అధికారికంగా ప్రకటించే ఛాన్స్ ఉంది. కాగా, భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోగి దిగనుంది. ఈ సారి టోర్నీ టీ20 ఫార్మాట్లో జరగనుంది. భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోగి దిగనుంది. ACC షెడ్యూల్ ప్రకారం ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్గానిస్థాన్, UAE, హాంకాంగ్, ఒమన్ జట్లు పాల్గొంటాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్?లు నిర్వహించే ఛాన్స్ ఉంది. భారీ ఆదాయం తెచ్చే మ్యాచ్‌లు : భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌లు ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక ఆదాయాన్ని ఇచ్చే పోటీలు. ICC, ACC లాంటి గవర్నింగ్ బాడీలకు ఈ మ్యాచ్‌లు చాలా కీలకం. భారత్‌కు ఆర్థికంగా పెద్దగా ప్రభావం లేకపోయినా, ఇతర బోర్డులకు మాత్రం ఇవి ప్రధాన ఆదాయ వనరులు. అందుకే గ్లోబల్ ఈవెంట్లలో భారత్- పాక్ పోటీలు నిర్వహించడానికే బోర్డులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి.



# మళ్లీ ఎప్పుడూ ఇలాంటి రిస్కీ షాట్స్ ఆడకు

## పంత్‌కు రికీ పాంటింగ్ విలువైన సలహా

ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో రివర్స్ స్వీప్ షాట్ ఆడబోయి తీవ్రంగా గాయపడిన టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్‌కు ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ రికీ పాంటింగ్ విలువైన సలహా ఇచ్చాడు. మళ్లీ ఎప్పుడూ ఇలాంటి రిస్కీ షాట్స్ ఆడవద్దని సూచించాడు. మాంచెస్టర్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో పంత్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రిషభ్ పంత్ రివర్స్ స్వీప్ ఆడే ప్రయత్నం చేయగా.. బంతి నేరుగా అతని కుడి పాదానికి బలంగా తాకింది. దాంతో తీవ్ర గాయమై రక్త స్రావమైంది. రిషభ్ పంత్ గాయంపై స్పందించిన రికీ పాంటింగ్.. ఫ్రాక్చర్ కావద్దని కోరుకున్నాడు. పంత్ దూరమైతే టీమిండియా తీరని నష్టమని చెప్పాడు. 'నేల మీద పాదం పెట్టేందుకు రిషభ్ పంత్ అల్లాడిపోయాడు. గోల్ఫ్ కార్ట్ వచ్చేవరకూ దాదాపు ఆరు నిమిషాల పాటు చాలా ఇబ్బందిపడ్డాడు. బంతి తగిలిన వెంటనే అతని పాదం వాచిపోయింది. ఈ వాపే ఆందోళనకు గురిచేస్తోంది. పాదం ఎముక ఏమైనా విరిగిందా? అనే సందేహం కలుగుతోంది. విరగడం లేదా ఫ్రాక్చర్ అయితే మాత్రం పంత్ ఈ మ్యాచ్‌కు దూరమైనట్లే. అలాకాకుండా ఉంటే మాత్రం పంత్‌ను వైద్య సిబ్బంది బ్యాటింగ్‌కు రెడీ చేస్తోంది. మళ్లీ ఎప్పుడూ ఇలాంటి రిస్కీ రివర్స్ స్వీప్ షాట్లను పంత్ ఆడడని ఆశిస్తున్నా. మ్యాచ్ పరిస్థితిని గమనిస్తే శార్దూల్ ఠాకూర్ మెరుగ్గానే బ్యాటింగ్ చేశాడు. కానీ పంత్ ఆడిన విధానం.. అతను తీసుకొచ్చే జోష్ టీమిండియాకు చాలా అవసరం. పంత్ క్రీజులో ఉంటే ప్రత్యర్థి ఆటగాళ్లపై ఒత్తిడి ఉంటుంది. భారత అభిమానులంతా పంత్ గాయం తీవ్రమైంది కాకూడదని కోరుకోవాలి. అతను దూరమైతే టీమిండియాకు తీవ్ర నష్టం జరుగుతుంది.'అని రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు. అయితే స్కానింగ్‌లో రిషభ్ పంత్ కుడి కాలి చిటికెన వేలుకు ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. దాంతో వైద్యులు అతనికి 6 వారాలా విశ్రాంతి తీసుకోవాలని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే పంత్ గాయంపై బీసీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

# అరంగేట్రం కోసం అభిమన్యు ఎదురుచూపులు

భారత క్రికెట్‌లో ప్రతిభకు కొదవ లేదు. ప్రతి సంవత్సరం, దేశంలోని ప్రతి మూల నుంచి వర్ధమాన తారలు రంజీ ట్రోఫీ, దులీప్ ట్రోఫీ, ఇరానీ కప్, ఇండియా ఏ వంటి వేదికలపై తమను తాము నిరూపించుకుంటున్నారు. కానీ, జాతీయ జట్టులో స్థానం సంపాదించే విషయానికి వస్తే, చాలా మంది ఆటగాళ్ల కృషి, సెలెక్టర్ల టేబుల్‌కు చేరే సమయానికి వృధా అవుతుంది. దీని కారణంగా, వారు జట్టులో తమ స్థానం కోసం చాలా కాలం వేచి ఉండాల్సి వస్తుంది. కానీ ఈలోగా, జట్టులో భాగమైన తర్వాత కూడా భారత్ తరపున ఆడలేకపోతున్న కొంతమంది ఆటగాళ్ళు ఉన్నారు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ చాలా కాలంగా విస్మరిస్తున్న టీం ఇండియా క్రికెటర్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. 37 సెంచరీలు, 12000 కంటే ఎక్కువ పరుగులు చేసినప్పటికీ, అతను ఇంకా అరంగేట్రం చేయలేకపోతున్నాడు. భారత క్రికెట్ కారిడార్లలో ప్రతిభ పుష్కలంగా ఉంది. దేశీయ క్రికెట్‌లో, బౌలర్లు, బ్యాటర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. సెలెక్టర్ల దృష్టిని అలాగే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. కానీ, ఈ ఆటగాళ్లలో కొంతమంది మాత్రమే టీమ్ ఇండియాలో చోటు సంపాదించడంలో విజయం సాధిస్తున్నారు. కానీ ఈలోగా, జట్టులోకి వచ్చినప్పటికీ, అరంగేట్రం చేసే అవకాశం లభించని చాలా మంది ఆటగాళ్ళు కూడా వెలుగులోకి వస్తున్నారు. స్టార్ బ్యాట్స్‌మన్ అభిమన్యు ఈశ్వరన్ విషయంలో కూడా ఇప్పుడు ఇలాంటిదే జరుగుతోంది. 29 ఏళ్ల ఈ ఆటగాడు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో బాగా రాణించడం ద్వారా తన బ్యాటింగ్ నైపుణ్యాన్ని నిరూపించుకున్నాడు. అయినప్పటికీ, అతను ఇంకా టీం ఇండియా తరపున అరంగేట్రం చేయలేదు. 2013లో తన క్రికెట్ కెరీర్‌ను ప్రారంభించిన అభిమన్యు ఈశ్వరన్‌కు టీమ్ ఇండియాలో చాలాసార్లు అవకాశం లభించింది. కానీ, ప్రతిసారీ అతను ప్లేయింగ్ ఎలెవెన్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. ప్రస్తుతం, అతను ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టుతో ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్నాడు. అక్కడ అతను బెంచ్‌లోనే కనిపిస్తున్నాడు. దీని కారణంగా,



ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, జట్టు మేనేజ్‌మెంట్ నిర్ణయాలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అభిమన్యు ఈశ్వరన్ బెంగాల్ తరపున 103 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి 177 ఇన్నింగ్స్‌ల్లో 48.70 సగటుతో 7841 పరుగులు చేశాడు. ఇందులో 27 సెంచరీలు ఉన్నాయి. 89 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో, అతను 9 సెంచరీలతో 3857 పరుగులు చేశాడు. 34 టి20 మ్యాచ్‌ల్లో 976 పరుగులు చేశాడు. ఈ విధంగా, అతను తన దేశీయ క్రికెట్ కెరీర్‌లో 12000 కంటే ఎక్కువ పరుగులు పూర్తి చేశాడు. అభిమన్యు ఈశ్వరన్ వయసు ప్రస్తుతం 29 సంవత్సరాలు, అంటే అతని టెస్ట్ కెరీర్‌కు ఇంకా 4-5 సంవత్సరాలు మిగిలి ఉన్నాయని గమనించాలి. యశస్వి జైస్వాల్, శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్ వంటి యువ బ్యాటర్లు దూకుడు శైలితో సెలెక్టర్లను ఆకట్టుకున్నారు. ఇది కాకుండా, కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ వంటి అనుభవజ్ఞులైన బ్యాటర్లు కూడా జట్టులో ఉన్నారు. ఈ ఆటగాళ్ల ఉనికి అభిమన్యు ఈశ్వరన్ జట్టులో చోటు సంపాదించడం అంత సులభం కావడం లేదు. ఇటువంటి పరిస్థితిలో, అతను అరంగేట్రం చేయకుండానే రిటైర్మెంట్ ప్రకటించాల్సి రావొచ్చు.

# వీడ్కోలు మ్యాచ్‌లో గర్జించిన ఆండ్రీ రస్సెల్



వెస్టిండీస్ దిగ్గజ ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్‌లో కూడా బ్యాట్ విధ్వంసం సృష్టించింది. తన కెరీర్‌లో ఎన్నో తుఫాన్ ఇన్నింగ్స్‌లు ఆడిన రస్సెల్, ఆస్ట్రేలియాతో జరిగిన ఈ మ్యాచ్‌లో కంగారూ బౌలర్లను ఉతికారేశాడు. డేంజరస్ బ్యాటింగ్‌కు పేరుగాంచిన రస్సెల్.. తన పవర్ హిట్టింగ్‌ను మరోసారి ప్రదర్శించి సిక్సర్లు బాదేశాడు. అయితే, రస్సెల్ విజయంతో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకలేకపోయాడు. ఎందుకంటే ఆస్ట్రేలియా వెస్టిండీస్‌తో జరిగిన ఈ రెండవ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ను 8 వికెట్ల తేడాతో గెలుచుకుని సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో రెండో మ్యాచ్ తన అంతర్జాతీయ కెరీర్‌లో చివరి మ్యాచ్ అని ఆండ్రీ రస్సెల్ ఇప్పటికే ప్రకటించాడు. ఈ మ్యాచ్‌లో, వెస్టిండీస్ జట్టులో సగం మంది 98 పరుగుల వద్ద పెవిలియన్‌కు తిరిగి వచ్చినప్పుడు రస్సెల్ క్రీజులోకి వచ్చాడు. రస్సెల్ వచ్చిన వెంటనే, అతను తన బలాన్ని ప్రదర్శించి ఫోర్లు, సిక్సర్లు కొట్టడం ప్రారంభించాడు. అయితే, సెంచరీ వైపు వేగంగా కదులుతున్న రస్సెల్ నాథన్ ఎల్లిస్ ఉచ్చులో చిక్కుకుని అవుట్ అయ్యాడు. రస్సెల్ 15 బంతుల్లో 36 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో నాలుగు సిక్సర్లు, రెండు ఫోర్లు ఉన్నాయి. వెస్టిండీస్ జమైకాలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో గెలిచింది. టాస్ ఓడిన తర్వాత, ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 8 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా, ఆస్ట్రేలియా జట్టు దూకుడుగా బ్యాటింగ్ చేసి కేవలం 15.2 ఓవర్లలోనే విజయం సాధించింది. ఆ జట్టు గ్లెన్ మాక్స్‌వెల్ (12), కెప్టెన్ మిచెల్ మార్ష్ (21) వికెట్లను 42 పరుగులకే కోల్పోయింది. ఆ తర్వాత, జోష్ ఇంగ్లిస్ (33 బంతుల్లో 5 సిక్సర్లు, 7 ఫోర్లతో 78 పరుగులు), కామెరాన్ గ్రీన్ (32 బంతుల్లో 56 పరుగులు)తో కలిసి మూడో వికెట్‌కు 131 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఆస్ట్రేలియాకు 28 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందించారు. తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన రస్సెల్‌కు మ్యాచ్ ప్రారంభానికి ముందు అతని సహచరులు మరియు , ఆస్ట్రేలియా ఆటగాళ్లు 'గార్డ్ ఆఫ్ హానర్' ఇచ్చారు. వెస్టిండీస్ క్రికెట్ బోర్డు తన అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్‌లో ఈ వీడియోను కూడా పోస్ట్ చేసింది. దీంతో పాటు గిటార్ తీగలతో కూడిన బ్యాట్‌ను బహుమతిగా ఇచ్చారు. అభిమానులు, జట్టు సభ్యులు, సహోద్యోగుల గౌరవం, ప్రేమకు రస్సెల్ తన కృతజ్ఞతలు తెలిపారు.

# పవన్ వీరవిహారం హరిహరవీరమల్లు

## ఆకట్టుకున్న పవన్ నటన

పవన్‌కల్యాణ్ సినిమా అంటే అభిమానులకే కాదు, బాక్సాఫీస్‌కూ అదో పెద్ద పండగే.సుదీర్ఘ విరామం తర్వాత పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా 'హరి హర వీరమల్లు' విడుదలయ్యింది. పవన్ కెరీర్‌లో నటిస్తున్న తొలి పీరియాడిక్ మూవీ కావడం, ఏపీ డిప్యూటీ- సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా పవన్ స్వయంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఆ అంచనాలు పెరిగాయి. 16వ శతాబ్దంలో మొదలయ్యే కథ ఇది. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు దిల్లీ పీఠంపై కూర్చొని ఎన్నెన్నో దురాగతాలకి పాల్పడుతూ పాలన కొనసాగిస్తుంటాడు. మత మార్పిడి కోసం దేశ ప్రజలని బలవంతం చేస్తుంటాడు. అందుకు ఒప్పుకోకుండా హిందువులుగానే జీవించేవాళ్ల నుంచి జిజియా పన్ను వసూలు చేస్తుంటాడు. మరోపక్క ప్రజలు ఆకలితో అలమటిస్తున్నా, వాళ్లని పట్టించు కోకుండా దేశ సంపదని తెల్లదొరలు దోచుకెళ్తుంటారు. వాళ్లకు అనుకూలంగా కొద్దిమంది రాజులు, వాళ్ల అనుచరులు పనిచేస్తూ ఉంటారు. వాళ్లందరికీ వీర మల్లు (పవన్ కల్యాణ్) అంటే హడల్. పెద్దవాళ్ల దగ్గరున్న సంపదని దోపిడీ చేసి పేదలకి పంచిపెడుతుంటాడు. బందరు నుంచి హైదరాబాద్ నవాబ్ కుతుబ్ షాహీ దగ్గరకు తీసుకెళుతున్న వజ్రాలపై కన్నేస్తాడు వీరమల్లు. తన బలగంతో చార్మినార్ వరకూ వచ్చి మరీ వజ్రాల్ని కాజేస్తాడు. అతని వీరత్వం గురించి తెలుసుకున్న కుతుబ్ షాహీ దిల్లీలో ఔరంగజేబు సింహాసనం పై ఉన్న కోహినూర్ వజ్రాన్ని తీసుకొచ్చే బాధ్యతని అతడికి అప్పజెబుతాడు. ఏ కారణాలతో అందుకు వీరమల్లు ఒప్పుకున్నాడు?హైదరాబాద్ నుంచి దిల్లీకి వెళ్లే క్రమంలో ఆయనకి ఎదురైన పరిస్థితులు ఎలాంటివి అన్నదే సినిమా కథ. మొత్తంగా ఈ మూవీలో పవన్ వీరవిహారం చేశాడనే చెప్పాలి. ఈ కథలో పంచమి (నిధి అగర్వాల్) ఎవరు ఆమెకీ వీరమల్లుకూ సంబంధం ఏమిటి. శత్రుదుర్భేధ్యమైన ఔరంగజేబు సామ్రాజ్యంలోకి వీరమల్లు ఎలా వెళ్లాడనేది చిత్ర కథ. చారిత్రాత్మక నేపథ్యం కారణంగా ఈ కథకి అలాంటి ఇబ్బందేమీ కలగలేదు. ఇప్పుడు ఎక్కువగా మాట్లాడుకుంటున్న సనాతన ధర్మం నేపథ్యాన్ని ఇందులో బలంగా స్పృశించారు. రాబిన్‌హుడ్ తరహా కథానాయకుడి పాత్రతోనూ, అభిమానుల్లో పూనకాలు తెప్పించే ఎలివేషన్స్‌తోనూ... ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యే స్వధర్మం నేపథ్యంతోనూ తెరకెక్కడం ఈ సినిమాకి కలిసొచ్చాయి. కథానాయకుడు కోహినూర్ కోసం దిల్లీకి వెళ్లే క్రమంలో ఎదురయ్యే పరిస్థితులే ఇందులో కీలకం. వీరమల్లు పాత్రకు పవన్ జీవం పోశాడనే చెప్పాలి. ప్రథమార్ధంలో యాక్షన్ సీక్వెన్స్, పాటలు సినిమాకి ప్రధాన ఆకర్షణ. ముఖ్యంగా పోర్ట్‌లో ఫైట్, అందులో ఎలివేషన్స్ అభిమానులని మరింతగా అలరిస్తాయి. ఆ తర్వాత మల్లయోధులతో, కొనసాగింపుగా చార్మినార్ దగ్గర సాగే పోరాట సన్నివేశాలతోనూ, 'కొల్లగొట్టినాదిరో' పాటతోనూ ఫస్ట్ హాఫ్ సినిమా అంచనాలకి దీటు-గానే సాగుతుంది. విరామానికి ముందు కుతుబ్ షాహీ కోటలోని సన్నివేశాలు మరింతగా అలరించడంతోపాటు-, ద్వితీయార్ధంపై మరింతగా ఆసక్తిని రేకెత్తిస్తాయి. హరి హర వీర మల్లు పాత్రలో ఒదిగిపోయారు. వీరమల్లుగా ఆయన కనిపించిన విధానం, అందులో చూపించిన హీరోయిజం, ఆయన చేసిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకి ప్రాణం పోశాయి. సుదీ-ర్ఘకాలంపాటు- సినిమా సాగినా లుక్ పరంగా ఏమాత్రం వ్యత్యాసం కనిపించలేదు. క్రూరమృగాల నేపథ్యంలో వచ్చే సన్నివేశాల్లోనూ, సనాతన ధర్మం ఇతివృత్తంగా సాగే సన్నివేశాల్లో ఆయన భావజాలమే కనిపిస్తుంది. నిధి అగర్వాల్ పంచమి పాత్రలో ఆకట్టుకుంటుంది. కొల్లగొట్టినాదిరో, తార తార పాటల్లో మరింత అందంగా కనిపించింది. ఆమె లుక్‌లో కూడా తేడాలేమీ కనిపించలేదు. ఔరంగజేబు పాత్రలో బాబీ దేవోల్ కనిపించిన తీరు ఆకట్టుకుంటుంది. అయితే ప్రథమార్ధంలో కనిపించినంత బలంగా ద్వితీయార్ధంలో ఆ పాత్రని చూపించలేకపోయారు. దివంగత నటుడు కోట శ్రీనివాసరావు చిన్న పాత్రలో మెరుస్తారు. మురళీశర్మ, సచిన్ ఖేడ్కర్, సత్యరాజ్ తదితరులు అలవా-టైన పాత్రల్లో కనిపిస్తారు. సునీల్, నాజర్, సుబ్బరాజు, అయ్యప్ప శర్మ, కబీర్ దుహాన్ సింగ్ తదితరులు పవన్‌కల్యాణ్ జట్టుగా కనిపిస్తారు. అనసూయ, పూజిత పొన్నాడ ఓ పాటలో సందడి చేస్తారు. సాంకేతిక విభాగాల్లో కీరవాణి సంగీతం ప్రధానం. నేపథ్య సంగీతంతో సినిమాకి ప్రాణం పోశారు. సంగీతంతోనే





హీరోయిజాన్ని పతాక స్థాయిలో నిలబెట్టారు. 'జనం మెచ్చే సైనికుడు అవుతాడు... జనసైనికుడు అవుతాడు', 'పాలించేవారి పాదాలే కాదు, తల కూడా కనిపించాలి' అంటూ పవన్ రాజకీయ జీవితం, ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఇందులో మాటలు రాశారు సాయిమాధవ్ బుర్రా అండ్ కో. మొత్తంగా పవన్ అభిమానులు కోరుకున్న విధంగా చిత్రం ఉందనడంలో సందేహం లేదు.



## యాపిల్ పిల్ల స్పీడ్ పెంచుతుందా?

ఒకప్పుడు యాపిల్ పిల్లగా ఫ్యాన్స్ లో మంచి క్రేజ్ అందుకున్న ముద్దుగుమ్మ హన్సిక మోత్వానీ గురించి అందరికీ తెలిసిందే. బాలనటిగా కెరీర్ ను స్టార్ట్ చేసిన అమ్మడు.. స్టార్ హీరో అల్లు అర్జున్ దేశముదురు మూవీతో టాలీవుడ్ లోకి వచ్చింది. డెబ్యూ మూవీతో మంచి హిట్ అందుకున్న ఆమె.. బబ్లీ బ్యూటీగా సూపర్ క్రేజ్ సంపాదించుకుంది. ఆ తర్వాత అనేక మంది కుర్ర హీరోల సరసన నటించింది. తెలుగులో డెబ్యూ ఇచ్చిన హన్సిక.. ఆ తర్వాత బాలీవుడ్, కోలీవుడ్, శాండల్ వుడ్ చిత్రాల్లో నటించి మెప్పించింది. కానీ కొన్నేళ్లుగా తెలుగు, తమిళ సినిమాల్లో నటిస్తోంది. చివరగా తెలుగులో 105 మినిట్స్ మూవీలో సందడి చేసింది. అదే సమయంలో కోలీవుడ్ లో మాత్రం వరుస ఆఫర్స్ అందుకుని దూసుకుపోతుందనే చెప్పాలి.ప్రస్తుతం రౌడీ బేబి, మ్యాన్, గాంధారి సహా పలు సినిమాల్లో యాక్ట్ చేస్తున్న హన్సిక.. బాలీవుడ్ లో లవ్ ఎఫైర్ మూవీలో నటిస్తోంది. అదే సమయంలో ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది అమ్మడు. ఎప్పటికప్పుడు కొత్త పోస్టులు పెడుతోంది. రీల్స్ తో పాటు డిజిటల్ కంటెంట్ పై ఫుల్ ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. ఇప్పుడు మరిన్ని సినిమాలు లైన్ లో పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. తన సినిమాల స్పీడ్ ను ఫుల్ గా పెంచనున్నట్లు తెలుస్తోంది. తెలుగులో కూడా సినిమాలు చేసేందుకు అవకాశాల కోసం వెయిట్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఏదేమైనా.. వరుస ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు హన్సిక మొగ్గు చూపుతున్నట్లు వినికిడి.



## దాడిచేసిన వారిని వదలొద్దు

### రిసెప్షనిస్ట్‌పై దాడిపై జాన్వీ స్పందన

మహారాష్ట్రలోని కళ్యాణ్ ప్రాంతంలో ఉన్న ఓ ఆసుపత్రిలో రిసెప్షనిస్ట్‌పై దాడి ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. 25 ఏళ్ల రిసెప్షనిస్ట్ సోనాలి కలసార్‌పై గోకుల్ ఝా అనే వ్యక్తి దారుణంగా దాడి చేశాడు. అపాయింట్‌మెంట్ లేకుండా డాక్టర్ ఛాంబర్‌లోకి వెళ్లడానికి అనుమతించనందుకే ఈ దాడి జరిగినట్లు- తెలుస్తోంది. వైరల్ అయిన సీసీటీవీ ఫుటేజీలో, గోకుల్ ఝా రిసెప్షనిస్ట్‌ను కాలుతో తన్ని, ఆమె జుట్టు పట్టుకుని లాగి, నేలకేసి కొట్టడం స్పష్టంగా కనిపించింది. అక్కడే ఉన్న కొందరు అడ్డుకోవడానికి ప్రయత్నించినా, అతను తన దాడిని కొనసాగించాడు. ఈ దాడిలో రిసెప్షనిస్ట్‌కు తీవ్ర గాయాలవడంతో ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే అతడిపై పోలీసు కేసు నమోదు కాగా పలువురు ఈ ఘటనపై స్పందిస్తున్నారు. తాజాగా ఈ ఘటనపై నటి జాన్వీ కపూర్ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో జాన్వీ రాసుకోస్తూ.. ఇలాంటి వ్యక్తులు కచ్చితంగా జైలులో ఉండాలి. అసలు ఇలాంటి ప్రవర్తనను ఎవరైనా ఎలా సమర్థిస్తారు? ఎదుటి వ్యక్తిపై చేయి చేసుకోవడానికి వారికి ఎంత ధైర్యం? మానవత్వం లేకుండా ఇలాంటి హేయమైన చర్యకు పాల్పడిన వారికి కనీసం పశ్చాత్తాపం, అపరాధ భావం కూడా ఉండవా? ఈ ప్రవర్తన చూశాక ఎవరైనా వారితో కలిసి ఉండాలని కోరుకుంటారా? ఇది అత్యంత అవమానకరమైన, అమానుషమైన చర్య. మనం ఇలాంటి ప్రవర్తనను ఎప్పటికీ క్షమించకూడదు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించి, నిందితుడిని కఠినంగా శిక్షించకపోతే అది మనందరికీ నిజంగా సిగ్గుచేటు-. ఈ వ్యక్తి జైలుకు వెళ్లాల్సిందే! అంటూ జాన్వీ పోస్టు చేసింది.

## రాజీ లేకుండా అద్భుతంగా చిత్రీకరణ


### రాజమౌళి-మహేశ్ బాబు మూవీపై పృథ్వీరాజ్



తెలుగు సినిమా ఇండస్ట్రీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రం ఎంబిఆర్ఎం29. ఇండియన్ సినిమా స్థాయిని అంతర్జాతీయంగా తీసుకెళ్లిన క్రియేటివ్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి ఇప్పుడు మహేష్ బాబుతో మరో వండర్ క్రియేట్ చేయ-ఋబోతున్నాడు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై వరల్డ్ వైడ్ బజ్ ఉంది. ఇప్పటిదాకా ప్యాన్ ఇండియా సినిమా కూడా చేయని మహేష్‌ని, ఏకంగా ఇంటర్నేషనల్ స్టార్‌ని చేసేందుకు రాజమౌళి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటు-న్నారు. మాస్, యాక్షన్, అడ్వెంచర్, ఎమోషన్, విజువల్స్... ఇలా ప్రతి యాంగిల్‌లోనూ ది బెస్ట్ అనిపించుకునేలా తెరకెక్కించి శభాష్ అనిపించుకోవాలన్న లక్ష్యంతో జక్కన్న వర్క్ చేస్తున్నట్టు- తెలుస్తుంది. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు, డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ పై అంచనాలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ పాన్ వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్‌లో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఆయన తన తాజా చిత్రం 'సర్జమీన్' ప్రమోషన్లలో భాగంగా ఈ మూవీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ..ఇప్పటివరకు ఎవ్వరూ ఊహించని విధంగా రాజమౌళి ఈ కథను తెరకెక్కిస్తున్నారు. ఇది ఓ అద్భుత దృశ్య కావ్యం. రాజమౌళి ఎంచుకునే ప్రతీ కథా భారీగా ఉంటు-ందనే సంగతి తెలిసిందే. ఈ చిత్రం కూడా అలానే ఉంటు-ంది. ఆయన కథను చెప్పడంతో పాటు-, విజువల్స్‌తో వండర్ క్రియేట్ చేయడంలో అసాధారణ ప్రతిభ కలిగిన దర్శకుడు అని అన్నారు. అంతేకాకుండా, ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సినీ అభిమానులకు ఓ విజువల్ ట్రీట్‌గా నిలవనుందని పృథ్వీరాజ్ సుకుమారన్ హామీ ఇచ్చారు. ఇది మహేశ్ బాబు కెరీర్‌లోనే కాకుండా, ఇండియన్ సినిమా స్థాయిలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుగా కనిపిస్తోంది. రాజమౌళి గత చిత్రాలు బాహుబలి, ఆర్ఆర్ఆర్ లాంటి బ్లాక్‌బస్టర్ విజయం సాధించగా, ఈ చిత్రం వాటికన్నా మరింత విస్తృతంగా తెరకెక్కుతుందని టాక్. ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినీ ప్రేమికులతో పాటు-, ఇతర భాషల ఆడియెన్స్ కూడా ఈ చిత్రంపై ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు పృథ్వీరాజ్ వ్యాఖ్యలతో ఈ ప్రాజెక్టుపై మరింత హైప్ ఏర్పడింది.

## లాజిక్ లేకుండా పాత్రలు ఎంచుకోను

### పుష్ప ఫేమ్ ఫహాద్ ఫాజిల్



డిఫరెంట్ క్యారెక్టలు ఎంచుకుంటు-.. వరుస విజయాలతో తనదైన ముద్ర వేసుకున్న మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్. 'పుష్ప' మూవీతో తెలుగు ప్రేక్షకులో కూడా తిరుగులేని గుర్తింపు సంపాదించుకున్నారు. ఇక ఇప్పుడు వడివేలుతో కలిసి నటించిన కామెడీ థ్రిల్లర్ 'మారీశన్' చిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు. జూలై 25న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఫహాద్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన పాత్రల ఎంపిక వెనక గల ఆలోచనల గురించి చెబుతూ.. 'ఏ పాత్ర అయినా లాజిక్ లేకుండా ఎంచుకోను. గతేడాది విడుదలైన 'వేట్టయన్' సినిమాలో నేను తొలుత ఎలాన్ చేసిన క్యారెక్టర్ కాకుండా, స్వయంగా 'ప్యాట్రిక్ అలియాస్ బ్యాటరీ' అనే పాత్రను ఎంపిక చేసుకున్న. ఆ నిర్ణయం వల్ల దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ స్క్రిప్ట్‌లో కొన్ని మార్పులు చేశారు. మనకు గుర్తింపు రావాలంటే పాత్ర ఎంపికలో లాజిక్ చాలా ఇంపార్టెంట్. ఇక వ్యక్తిగతంగా చెప్పాలి అంటే నేను సోషల్ మీడియా కు పూర్తిగా దూరం. వాట్సాప్ కూడా వాడడం మానేశాను. ఇప్పటికి సంవత్సరం దాటింది.. సాదా మొబైల్ వాడుతున్నాను. సినిమాలకు సంబంధించిన కమ్యూనికేషన్ మొత్తం ఈమెయిల్ ద్వారానే జరుగుతుంది' అని అన్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463